TIMES OF VARTHA (16-08-24)MAAA_times of varha main (13-2).qxd 8/16/2024 6:16 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | శుక్రవారం, 16 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 22 | పేజీలు 11 | వెల : 6/-

2 లక్షల హామీ నెరవేర్చాం..

సిగ్గుంటే రాజీనామా చెయ్ హరీశ్!

- ప్రాజెక్టులపై ఎక్కడైనా చర్చకు మేం సిద్ధం.. మరి మీరు?
- కేసీఆర్, కేటీఆర్ , హరీశ్‌లలో ఎవరొస్తారు?
- గోదావరి, కృష్ణా నీళ్లతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం
- 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తాం
- ఖమ్మం జిల్లా వైరా బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- భద్రాద్రి జిల్లా పూసుగూడెంలో సీతారామ ప్రారంభం

పాల్గొన్న భట్టి విక్రమార్క, తుమ్మల, ఉత్తమ్, పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

'రుణ మాఫీతో తెలంగాణలో రైతులు రుణ విముక్తులై స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా గడ్డపై నుంచి ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపుతామని మేం చెబితే.. చేయలేరని మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ చేసిండు. మేము మాట నిలబెట్టుకుంటే రాజీనామా చేస్తానని చెప్పిండు. ఇప్పుడు మేం పూర్తిగా మాఫీ చేశాం.. వెంటనే హరీశ్ రాజీనామా చేయాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిగ్గు, శరం లేకుండా విమర్శలు చేస్తున్న హరీశ్.. చీము, నెత్తురు ఉంటే రాజీనామా చేయాలన్నారు. సిద్దిపేటలో మళ్లీ ఎలా గెలుస్తాడో చూస్తామన్నారు. రాజీనామా చేయకపోతే ఏట్లో దూకాలని.. అప్పుడు సిద్దిపేటకు పట్టిన చీడ, పీడ వదులుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలను బొందపెట్టడం ఖాయమని.. ఆ సంగతి తాను చూసుకుంటానని, ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీతారామ పంప్‌హౌజ్ మోటార్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా వైరాలో గురువారం

మిగతా 8లో..

సెక్యులర్ కోడ్ నేటి అవసరం

- బంగ్లా బాగుకు భారత్ ఆరాటం
- వికసిత్ భారత్ సమిష్టి కృషితో సాధ్యం
- ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : దేశంలో అన్ని వర్గాల అభ్యున్నతి, సామరస్యం కీలకమని ఈ దిశలో తాము లౌకిక పౌర స్మృతి అత్యవసరం అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఆవిష్కృతం తరువాత దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 98 నిమిషాల పాటు సాగిన ఈ ప్రసంగంలో ప్రధాని పలు కీలక విషయాలను ప్రస్తావించారు. తాము కోరుకుంటున్న ఉమ్మడి సివిల్ కోడ్ అర్థం లౌకిక ప్రాతిపదికతో కూడుకున్నదని ప్రధాని స్పష్టం చేశారు. మతాల పేరిట దేశ ప్రజలను విభజించే సివిల్ కోడ్‌కు, సంబంధిత చట్టాలకు తావు ఉండరాదని తెలిపారు. ఆధునిక సమాజంలో ఇటువంటి ధోరణులు అప్రస్తుతమవుతాయని పేర్కొన్న ప్రధాని , ప్రస్తుత సివిల్ కోడ్ అనుచితం అని తెలిపారు. యూనిఫామ్ సివిల్ కోడ్ గురించి సుప్రీంకోర్టు పలు సార్లు కూలంకుషంగా విషయాలను పరిశీలించిందని, అందరి అభిప్రాయాలను తీసుకుందని చెప్పారు. ఈ క్రమంలోనే ఇప్పుడున్న సివిల్ కోడ్ మతపరమైన విభజన దిశలో ఉందనే ప్రస్తావనతో , ఇది అణచివేత పక్షపాత ధోరణితో ఉందని , దేశంలోని అత్యధికుల అభిప్రాయాల మయేరకు కీలకమైన తీర్పు ఇచ్చిందన్నారు. రాజ్యాంగం, సుప్రీంకోర్టు , రాజ్యాంగ నిర్మాతల కల అన్ని చెప్పేది ఒక్కటే అని, ఈ క్రమంలోనే దేశంలో సెక్యులర్ సివిల్ కోడ్ అత్యవసరం అని , దీనిని పరిపూర్ణం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికలకు ముందు దేశంలో యూనిఫాం సివిల్‌కోడ్‌ను బిజెపి పదేపదే ప్రస్తావించింది. కాగా ఇప్పుడు ప్రధాని మోడీ ఈ పౌరచట్టానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. తాము కోరుకునేది సార్వత్రిక లౌకిక సివిల్ కోడ్ అని తేల్చిచెప్పారు, ఈ దిశలో పలు బిజెపి పాలిత రాష్ట్రాలు ఈ వినూత్న సివిల్ కోడ్‌ను అమలులోకి తీసుకువచ్చాయని వివరించారు. అయినప్పటికీ దీనిపై మరింత విస్తృత చర్యలు అవసరం , అన్ని స్థాయిల్లో దీనిపై సమగ్ర అధ్యయనం మంచిదే అవుతుందన్నారు. మత ప్రాతిపదికన అమలులో ఉండే చట్టాలు త్యజించాల్సి ఉందని, వినూత్న రీతిలో నూతన లౌకిక చట్టాన్ని ఈ సెక్యులర్ సివిల్ కోడ్‌గా తీసుకురావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇప్పటి కాలం వివక్షతలకు తావులేని ఇటువంటి సివిల్ కోడ్‌ను ఆచరించడం అన్నారు. తమ ప్రస్తుత హయాంలో ఈ వివాదాస్పద విషయంపై దేశవ్యాప్తంగా ఆమోదయోగ్య పరిష్కారానికి పాటుపడుతామని ప్రధాని తెలిపారు.

బంగ్లా బాగుకు భారత్ ఆరాటం

పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో హిందువుల పరిస్థితిపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనతో ఉన్నారు. అక్కడి మైనార్టీల భద్రతను కోరుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఆవిష్కృతం తరువాత దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 98 నిమిషాల పాటు సాగిన ఈ ప్రసంగంలో ప్రధాని పలు కీలక విషయాలను ప్రస్తావించారు. దేశంలో జమిలి ఎన్నికల అవసరం ఉందన్నారు.

మిగతా 10లో..

తెలంగాణకు పట్టిన

చీడ, పీడ సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణకు పట్టిన చీడ, పీడ సీఎం రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన నోరు తెరిస్తే అబద్ధాలు, అవాస్తవాలేనని, ఇంత అసభ్య సీఎం దేశంలో మరొకరు లేరని విమర్శించారు. 30 వేల ఉద్యోగాలపై, సీతారామ ప్రాజెక్టుపై సీఎం, మంత్రులవి అన్ని అబద్ధాలేనని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో భాక్రానంగల్ ప్రాజెక్టు కట్టింది కాంగ్రెస్ అంటున్నారు.. అసలు తెలంగాణలో ఆ ప్రాజెక్టు ఉన్నదా? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి పొద్దట్నుంచి అన్ని చోట్లా బూతులు మాట్లాడారని, ఆయన భాషను చూసి ప్రజలంతా సిగ్గుతో తలదించుకుంటున్నారని మండిపడ్డారు. అధికారులు కూడా సీఎం అబద్ధాలను చూసి సిగ్గుపడుతున్నారని ఫైరయ్యారు. తెలంగాణభవన్‌లో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, టీఎస్ఎండీసీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనే లక్ష్యంతో సీతారామప్రాజెక్టు పనులు మొదలుపెట్టింది.. పైసలు ఇచ్చింది.. నిర్మించింది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టంచేశారు. కానీ, రూ.75 కోట్లతో చిన్న చిన్న పనులు జరిపి ప్రాజెక్టు మొత్తం తామే కట్టామని కలరింగ్ ఇవ్వడమేమిటని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. 9 నెలల్లో ప్రాజెక్టు పూర్తిచేస్తే అది వరల్డ్ రికార్డు అవుతుందని ఎద్దేవా చేశారు. సీతారామ మీరే కడితే మరి కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టు పనుల్లో ఇప్పటివరకు తట్టెడు మన్ను ఎందుకు తీయలేదు? అని నిలదీశారు. దుమ్ముగూడెం ప్రాజెక్టును కేసీఆర్ ఆపాలంటే ఆపారని సీఎం అబద్ధాలు చెప్తున్నారని, ఆ ప్రాజెక్టు మొదలు పెడితే ఖమ్మం జిల్లా దుమ్ము కొట్టుకుపోయేదని మండిపడ్డారు. కృష్ణా నీరు వర్షాలకు వచ్చింది తప్ప మంత్రులు తెచ్చివని కావని, తాము తెచ్చినట్టు చెప్పుకోవడానికి సిగ్గుండాలని మండిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే చెల్లదని స్పష్టంచేశారు.

రైతు రుణమాఫీపై సీఎంది పెద్దమోసం

రైతు రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డిది అతిపెద్ద మోసమని పల్లా విమర్శించారు. 'రాష్ట్రంలో 44 లక్షల మంది రైతుల రుణమాఫీకి రూ.40 వేల కోట్లు అవుతుందని తొలుత రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆ తర్వాత రూ.31 వేల కోట్లు అన్నారు. ఇప్పుడు వేసింది రూ.17 వేల కోట్లు మాత్రమే' అని మండిపడ్డారు.

త్వరలో రైతు భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటందని విశ్వసించే ప్రభుత్వం మా ది..అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని అమలు చేసి ఎకరానికి రూ15వేలు అందిచాలన్న ది మా ప్రభుత్వ సంకల్పం ..రాష్ట్రంలోని వ్యవసా యకూలీలందరికీ ఏటా రూ.12వేలు ఆర్థిక సహా యం అందించి ఆదుకోవలన్న లక్షంతో ముందు కు సాగుతాం..అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గురువారం స్వాతంత్రదినోత్సవ కా ర్యక్రమంలో పాల్గొన్న సీఎం గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.తొలుత దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు.దేశ చరిత్రలో ఈ రోజు సువర్ణాక్ష రాలతో గర్వించదగ్గ రోజు అన్నారు.మనం అనుభ విస్తున్న స్వేచ్ఛ ,స్వాతంత్ర్యం ఎందోర మహనీ యుల త్యాగఫలం అని , అటువంటి మహనీయు లందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్టు తెలిపా రు. అహింసనే ఆయుధంగా మలిచి ప్రపంచానికి సరికొత్త యుద్ధ తంత్రాన్ని చూపించిన దేశం మన దన్నారు. ఆ ఘనత, ఆ కీర్తి జాతిపిత మహాత్మా గాంధీకి దక్కుతుందని తెలిపారు. ఈ దేశానికి స్వా తంత్ర్యం సాధించడంతో గమ్యం చేరినట్టు కాద న్నారు. ఈ దేశంలో కోట్లాది ఎకరాలు పంటలతో పచ్చతోరణాన్ని కట్టుకున్నాయంటే దానికి కార ణం నెహ్రూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులే. నాగార్జున సాగర్, శ్రీశైలం, భాక్రానంగల్, శ్రీరాం సాగర్ లాంటి ప్రాజెక్టులే అన్నారు.1947 వరకూ ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్న మన దేశం, ఈ నాడు ప్రపంచంలో ఆహారధాన్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో ఒకటిగా ఎదగడానికి కారణం స్వర్గీయ లాల్ బహదూర్ శా స్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టిన హరిత విప్లవమే అని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదని, 2004 లో కరీంనగర్ వేదికగా తెలంగాణ ప్ర జలకు

సోనియాగాంధీ మాట ఇచ్చారని, జూన్ 2, 2014 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో ఆమె మాట ఇస్తే అది శిలాశాసనం అన్న విషయం మ రోసారి రుజువైందన్నారు.నాలుగు కోట్ల ప్రజల ఆ కాంక్ష, యువత బలిదానాలు, విద్యార్థుల పోరా టాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో దశాబ్ద కాలం తర్వాత నిజమైన ప్రజా పాలన మొదలైందన్నారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హమీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసేప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆరోగ్యశ్రీ కి పూర్వవైభవాన్ని తెచ్చే ప్రయత్నం చేశామన్నారు. కొత్తగా 163 చికిత్సలను ఈ పథకంలో చేర్చామని, మొత్తం 1835 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతుందన్నారు.మహాలక్ష్మీ పథకంలోని మరో పథకం 500 రూపాయలకే వంట గ్యాస్ అమలు చేస్తున్నామన్నారు. విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం

మిగతా 11లో..

రైతుకే కాదు, దేవుడికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్రోహం

- దేవుళ్లపై ఒట్లు పెట్టి మరీ రుణమాఫీని ఎగవేసిన సర్కార్
- కేటాయించిన రూ.26 వేల కోట్లలోనూ 9వేల కోట్లు కోత
- ఇంతలా దిగజారిన, దిక్కుమాలిన సీఎం మరొకరు లేరు
- రేవంత్ పాపాలు రాష్ట్రానికి శాపంగా మారొద్దు: హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రుణమాఫీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రైతులను దగా చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు దిగజారుడు భాషలో బీఆర్ఎస్‌ను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్ధాలు నిజాలు అయిపోవని అన్నారు. రేవంత్‌రెడ్డి రైతు ద్రోహానికే కాదు దైవ ద్రోహానికీ పాల్పడ్డారని మండిపడ్డారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని రైతులకు రూ.31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని ఊదరగొట్టి అందులో రూ.9 వేల కోట్ల కోతపెట్టిన ఘనుడు రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సీఎంలా ప్రవర్తించటం లేదనే విషయాన్ని ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కానీ, తెలంగాణ చరిత్రలోనూ రేవంత్‌రెడ్డిలా దిగజారిన, దికుమాలిన సీఎం ఇంకెవరూ ఉండరని ఉదహరించారు. అబద్ధం కూడా సిగ్గుపడి మూసీలో దూకి ఆత్మహత్య చేసుకునేలా రేవంత్‌రెడ్డి ప్రవర్తన ఉన్నదని ధ్వజమెత్తారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని కూడా మాట మీద నిలబడక పోగా, నిస్సిగ్గుగా బీఆర్ఎస్‌పై, తనపై అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియాగాంధీ పుట్టినరోజు కానుకగా డిసెంబర్ 9 నాటికి రూ.40 వేల కోట్ల రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని చెప్పింది రేవంత్‌రెడ్డేనని.. అది నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపారని, ఆగస్టు 15 వరకు రూ.31వేల కోట్లు మాఫీ చేస్తానని అన్నారని

వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల సమయానికి రూ.9 వేల కోట్లను కోతపెట్టిన చరిత్ర రేవంత్‌రెడ్డిది అని నిప్పులు చెరిగారు. అప్పటికీ ప్రజలు నమ్మటం లేదని ఏ ఊరికిపోతే ఆ ఊరి దేవుడిపై ఒట్లు పెట్టాడని గుర్తుచేశారు. సోనియాగాంధీ మీద ఒట్టుపెట్టినా, దేవుళ్ల మీద ఒట్టుపెట్టినా 'అబద్ధమే నా లక్షణం. మోసమే నా విధానం. మాట తప్పడమే నా నైజం' అనే రీతిలో నగ్నంగా తన నిజసర్వరూపాన్ని మరోసారి రేవంత్‌రెడ్డి నిరూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసం చేసినట్టు తెలిసిపోయాక ఎవరు రాజీనామా చేయాలి? ఏటిలో దుంకి ఎవరు చావాలి? అని ప్రశ్నించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 16-08-2024

స్టేట్ బ్యాంక్ ఇండియాలో స్వాతంత్ర దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోర

ఆగస్ట్ (15) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోచంపాడు బ్రాంచ్ మేనేజర్.ఈ బాలరాజ్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు ఈ స్వాతంత్ర వేడుకలలో పాల్గొన్న బ్రాంచ్ కస్టమర్ పాయింట్ సుభాష్.సోన్నపేట) రజిత (బుస్సాపూర్) గడచంద విజయ్ కుమార్.(దూదిగాం) స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు

బిజెపి పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.జిల్లా కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అసవులు బాసిన వారిని మననం చేసుకోవాలని అభివృద్ధి చెందుతున్న దేశంగా అడుగు వేస్తున్నటువంటి భారతదేశం,మన దేశం ప్రపంచంలోనే మంచి స్థానానికి వెళ్లడం నరేంద్ర మోడీ గారి యొక్క కృషి వల్ల జరుగుతుంది. నేటి తరం మరియు యువకులు విద్యార్థులు అందరూ కూడా స్వాతంత్ర సంగ్రామం లో అసవులు బాసిన వారిని మననం చేసుకోవాలని చరిత్రను అందరూ తెలుసుకోవాలని అందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ మండల అధ్యక్షులు ప్రభాకర్ మోర్చాల అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, మందపురం సతీష్ పటేల్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీత సీనియర్ నాయకులు గోవిందరాజ్, కల్కి నాగరాజ్ , విటలేష్, ఆకుల రాము, గణేష్, సన్నీ, బంటి, రాహుల్, తదితరులు పాల్గొనడం జరిగింది

క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ సంకేత్, టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వాంగ సుందరంగా అలంకరించిన టీఎన్జీవో జిల్లా కార్యాలయ ఆవరణలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.అధికారులకు,ఉద్యోగులకు జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన త్యాగదలను స్మరిస్తూ,వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు అంతకరణ శుద్ధితో దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నిటిని ప్రజలకు చేరవేయుటలో ప్రముఖ పాత్ర వహించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు అవుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు సంఘం అమృత్ కుమార్,టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్,మచ్చుకూరి సతీష్,సర్వే శాఖ సహాయ సంచాలకులు అశోక్, టి ఎన్జీవోస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యం, జాఫర్ హుస్సేన్, రాజేశ్వర్, ఉమా కిరణ్, టీఎన్జీవో అర్బన్, రూరల్ యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు సుమన్ కుమార్, జాకీర్ హుస్సేన్, దినేష్ బాబు, మహేందర్, సలహాదారులు ఆకుల ప్రసాద్, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

ఎందరో త్యాగదనుల ఫలమే స్వాతంత్ర దినోత్సవం

సీనియర్ న్యాయవాది రాజ్కుమార్ సుబేదార్

నిర్మల హృదయ పాఠశాలలో వైభవంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బానిస సంకెళ్లు తెంచి వందల ఏళ్లు పోరాడి ఎందరో త్యాగదనుల ఫలమే స్వాతంత్ర దినోత్సవం అని సీనియర్ న్యాయవాది రాజ్కుమార్ సుబేదార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నిర్మహృదయ పాఠశాలలో ఆవరణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది రాజ్ కుమార్ సుబేదార్, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ సంతోష్ కిరణ్, రెవరెండ్ ఫాదర్ మాదాన్ జోసఫ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సాంప్రదాయంగా మువ్వన్నెల జెండాను సీనియర్ న్యాయవాది రాజ్కుమార్ సుబేదార్ ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ తో గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఇందులో భాగంగా హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది బానిస సంకేళ్ళను తెంచి, వందల ఏళ్ళు తెగించి పోరాడి మన భారతమాతకు పట్టం కట్టిన త్యాగపరుల కర్మఫలం అని అందుకే నేటి బాలలు కలిసి మెలిసి ఉండే సుస్థిర అభివృద్ధి దేశంగా మార్చుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ స్వాతంత్రం కోసం పోరాడి అసువులు బాసిన త్యాగదనుల ఆశయాలను నెరవేర్చాలని నేటి బాలలే రేపటి పౌరులుగా ముందుకు సాగాలని వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతికల కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో అల్లరించాయి. ప్రైమరీ, హై స్కూల్ విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.అనంతరము విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల హృదయ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది,పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోర

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోచంపాడు బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కే సురేందర్ విద్యార్థులను ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవం ఘనత ఎందరో మహానుభావుల నేటి త్యాగఫలం ...నాడు స్వేచ్ఛ జీవితం. అమరవీరులైన స్వాతంత్రం కోసం పోరాడిన నాయకులను మనం స్మరించుకోవాల్సిన అవసరం అని..మన కళాశాల నుండి రాబోయే రోజుల్లో గొప్ప నాయకులుగా ఎదగాలని విద్యార్థులకు తెలిపినారు.2006-07 పదవ తరగతి పూర్వ విద్యార్థులు వాటర్ ప్లాంట్ సుమారు ఒక లక్ష నలభై వేల రూపాయలతో ఖర్చుతో పనులు కొనసాగుతున్నాయి ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపినారు.నేటి స్వాతంత్ర వేడుకల్లో పూర్వ విద్యార్థి నేతి కుంట రఘు కుటుంబ సభ్యులు విదేశాల్లో స్థిరపడి పాఠశాలకు కావలసిన అవసరతను గతంలో ప్రత్యేకంగా రెండు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించినారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పదవ తరగతి/ఇంటర్ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు వెయ్యి రూపాయలు అందజేసినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు .హరీష్ చిరంజీవి సంతోష్ శ్రావణ్. రెడ్డి. పూర్వ విద్యార్థులు స్వరాజ్. శ్రవణ్ కుమార్. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో 78వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాల ఫలితంగా భారతదేశ స్వతంత్రం సాధించిందని దేశంలో అనేక సవరణలు ఎదుర్కొంటూ అభివృద్ధి దిశగా సాగుతుందని అమరవీరుల తగల స్ఫూర్తిగా దేశభక్తితో ఈ దేశాన్ని అభివృద్ధి దిశగా కృషి చేయాలని కోరారు. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్లో మైనార్టీ హిందువులపై ముస్లిం తీవ్రవాద సంస్థలు హత్య దాడులు చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని, అక్కడ హిందువులకు కేంద్ర ప్రభుత్వం, ఐక్యరాజ్యసమితి తగు చర్యలు తీసుకొని ప్రజల అక్కడి ప్రజల రక్షించాలని కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, అదనపు జిల్లా న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్, సీనియర్, జూనియర్స్ సివిల్ జడ్జిలు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంతరావు, ఉపాధ్యక్షులు రాజు, బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, న్యాయవాదులు ఈగ గంగారెడ్డి, విగ్నేష్, దీపక్, సురేష్, పడిగల వెంకటేశ్వర్, అశోక్, వినయ్, రవి, మాణిక్ రాజ్, నారాయణ, విశ్వక్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో పండ్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్ అనిల్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా కొనసాగిన శకటాల ప్రదర్శనను తిలకించారు. వ్యవసాయ, జిల్లా పంచాయతీ విభాగం

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, పౌర సరఫరాల శాఖ, వైద్యారోగ్యం తదితర శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి తెలియజేస్తూ, ఆకట్టుకునే రీతిలో శకటాల ప్రదర్శన కొనసాగింది. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పండ్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ వేడుకల్లో నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ ధర్మపురి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ నీతూ కిరణ్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, రాష్ట్ర సహకార ఫెడరేషన్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జిల్లా జడ్జి కె. సునీత, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలి యువజన సంఘం వద్ద జాతీయ జెండా ఎగరవేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పద్మశాలి యువజన సంఘం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సురపల్లి జవహర్ యాదాద్రి పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత,విడం వినోద్, సంగిశెట్టి నరేష్,సింగం భాస్కర్, సురపల్లి జనార్ధన్,వంగరి రఘుపతి,సూరపల్లి వెంకటేశం, సూరపల్లి శివాజీ,పగిడిమర్రి విష్ణు,సురపల్లి రాములు, దోర్నాల అంజయ్య,విడం వెంకటేశం,మేకని రామకృష్ణ, దోర్నాల లక్ష్మయ్య,మేకని శ్రీను, తదరితులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో గల హనుమాన్ యూత్ అసోసియేషన్ (రి.నెం. 712/08)సర్వ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ (2024) ని ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా వీరమళ్ళ అరుణ్ కుమార్ గౌడ్,ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉత్సవ కమిటీ సభ్యులుగా ఆవుల రాజు యాదవ్,చింతల గణేష్ గౌడ్,బద్దుల మల్లేష్ యాదవ్ , మాదగోని లక్ష్మణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో హనుమాన్ యూత్ అధ్యక్షులు పల్లె ఆనంద్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రాపర్తి ప్రదీప్ గౌడ్,గౌరవ సభ్యులు పల్లె సురేష్,మద్ది అశోక్ యాదవ్,బొమ్మని రఘు, వీరమళ్ళ వెంకటేష్,దూసరి శ్రీశైలం,జనగాం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 16-08-2024

మండలాల్లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా లో గల వివిధ మండలాలలో గ్రామపంచాయతీలో మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడి పాఠశాలల్లో ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో 78వ స్వతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మెదక్ ఖిల్లా ఫై డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ 78వ స్వతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరించి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లాలో పద్మ దేవేందర్ రెడ్డి పార్టీ కార్యాలయంలో ఘనంగా జెండా ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ కార్యక్రమాలు జరిపారు. అదేవిధంగా నిజాంపేట మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో జనరల్ ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. రామంపేట మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసి సంబరాలు జరుపుకున్నారు అదేవిధంగా జూనియర్ కళాశాలలో కూడా ఆవిష్కరణ చేసి దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. రామయంపేటలో పల్లె జితేందర్ గౌడ్ జండా ఆవిష్కరణ చేసి 78వ స్వతంత్ర వేడుకలు జరిపారు. నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామంలో గ్రామపంచాయతీలో జండా ఆవిష్కరణ చేసి స్వతంత్ర దినోత్సవ జరిపారు. జడ్.పి.హెచ్.ఎస్ ఎంపీపీ హెచ్ఎస్ అంగన్వాడి స్కూల్లో కూడా జండా ఆవిష్కరణ చేసి సంబరాలు జరిపారు, చల్మెడ గ్రామంలో గల రిషి పబ్లిక్ స్కూల్లో పిల్లలు భరతమాత, వివిధ వేషధారణలో వేషధారణ వేసి అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా చల్మెడ గ్రామపంచాయతీ సెక్రెటరీ వెంకట్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవ జరుపుకోవడంఎంతో సంతోషంగా దాయకమన్నారు. మనకి స్వతంత్రం రావడానికి ఎంతోమంది ఎన్నో పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేస్తే ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం వచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, కారోబార్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, తుమ్మల రమేష్, బజా రమేష్, భాజా నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, ఎంపీపీ ఎస్ స్కూల్ ప్రిన్సిపాల్, రిషిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్లు తదితరులు పాల్గొని గ్రామంలో వాడవాడల తిరుగుతూ పిల్లల వేషధారణలతో అలరింప చేశారు. అదేవిధంగా రామయ్యపేట మండలంలో సిఐ సార్ కి పోలీస్ స్టేషన్ పరిధిలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై బాల్రెడ్డి, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ వెంకట రాజా గౌడ్ జెండా ఆవిష్కరించి సంబరాలు జరిపారు, పోలీసులు జండాకు గౌరవ వందనం సమర్పించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా నిజాంపేట మండలంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర వేడుకలు ఘనంగా జరిపారు, జెండాను ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనము సమర్పించి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు, అదేవిధంగా రామయ్యపేట మండలంలో గల మున్సిపల్ పరిధిలో పల్లె జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేసి సంబరాలు జరిపారు.

ఆధునిక హంగులతో వైద్య సేవలు

నూతన మేనేజ్మెంట్ తో ఘనంగా ప్రారంభమైన శ్రీ సిగ్మా హాస్పిటల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం

నగరంలోని ఖలీలావాడిలో డాక్టర్ ప్రముఖ వైద్యులు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ ఆస్పత్రిలో జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, న్యూరో సర్జన్, జనరల్ సర్జన్, యూరాలజిస్ట్, జనరల్ మెడిసిన్ తో పాటు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఆసుపత్రి చైర్మన్ గడిల శ్రీరాములు తెలిపారు. అంతేకాకుండా ఈ శ్రీ సిగ్మా ఆస్పత్రిలో హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. వైద్య నిపుణులతో పాటు స్కానింగ్ సెంటర్, సిటీ స్కాన్, ఎక్స్రే తోపాటు నూతన టెక్నాలజీతో కూడుకున్న రక్త పరీక్షల సేవలు అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. డైరెక్టర్లు, ఆర్గనైజర్లు, గాదరి గోపి, ప్రముఖ వ్యాపారవేత్త ట్రస్మా బాధ్యుడు సేపూర్ జయసింహ గౌడ్, ధనలక్ష్మి, వెంకటేష్, ప్రముఖ న్యూస్ ఛానల్ డైరెక్టర్ గాదె కృష్ణ, రవీందర్, సతీష్ తో పాటు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి

లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్, రంగారెడ్డి కోర్టు బార్ అసోసియేషన్, నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్, హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 78వ స్వాతంత్ర్య వేడుకలలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 78 సంవత్సరాలు గడుస్తున్న భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశంగానే విచారకరం అయినప్పటికీ ఆనాటి స్వాతంత్ర సమరయోధుల యొక్క ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియ జేస్తున్నామన్నారు ఆనాటి స్వతంత్ర సమరయోధుల త్యాగాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వివిధ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు మరియు లాయర్స్ ఫోరం నాయకులు, సీనియర్ న్యాయవాదులు గురువయ్య గౌడ్,రవి,రామయ్య,విజయ్ తిరుపతి వర్మ, హనుమంతు, పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె గురువారం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల లో ప్రభుత్వ ప్రేవేట్ కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సంఘ మిత్ర, యం పి డి ఓ .కార్యాలయం ముందు మండల ప్రత్యేక అధికారి, టి సీతారామ్ నాయక్ ,పోలీసు స్టేషన్ లో యస్ ఐ యదావెంద ర్ రెడ్డి ,ప్రాథమిక .ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ నాగరాజు, శ్రీ శక్తి భవన్ ముందు మండల సమైఖ్య. కార్యదర్శి బాణోతు పద్మ మోతె ,గ్రామ పంచాయితీ ముందు గ్రామ కార్యదర్శి సురేష్ ఆంగన్ వాడి కేంద్రాల వద్ద దోసపాటి పద్మ చింతల పార్వతి శ్రీ శాంతిని కేతన్ పాఠశాల లో కరస్పాండెంట్ దోసపాటి యల్లయ్య హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ నందు ప్రిన్సి పాల్ నాగేశ్వర రావు యస్ బి ఐ బ్యాంక్ ముందు మేనేజర్ ఏ పి జి వి బి బ్యాంక్ ముందు మేనేజర్ లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బొక్క ఉపేందర్ రెడ్డి లు జాతీయ జెండాలు ఎగుర వేశారు ఈ కార్యక్రమం లో యం పి డి ఓ ఆంజనేయులు ఏ యస్ ఐ లు శ్రీ రాములు సత్యనారాయణ అర్ ఐ మన్సూర్ అలీ జూనియర్ అసిస్టెంట్ నదీమ్ హెల్త్ సిబ్బంది జయ లక్ష్మి సుజాత సూపర్ వైజర్ శ్రీనివాస్ ఏ పి యం వెంకయ్య ఏ పి ఓ నాగేష్ రాధ కుమారి కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ పెద వెంకట్ రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి బొడ్డు సాలయ్య నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వాచ్యతాండ స్కూల్ లో జాతీయ జెండా వేగరువేసిన టీచర్ ఉపేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం మండలం వచ్చా తండాలో ఎంపీపీఎస్ స్కూల్లో జాతీయ జెండాను ఎగర వేశారు.అనంతరం వాంకుడోతూ శ్రీను,మధు పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ నరేందర్,రాత్తు నాయక్,బిఆర్ఎస్ పార్టీ యువ జన రాజు నాయక్,శంకర్ నాయక్,శ్రీను శంకర్,పాండు,రాజు,గ్రామస్థులు, పాల్గొన్నారు

ఇన్నర్ వీల్ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజకులుగా ఎదగాలి

315 ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మామిడిపూడి ప్రేమలత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దిశగా కృషి చేస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ప్రయోజకులుగా ఎదగాలని 315 ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మామిడిపూడి ప్రేమలత సూచించారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల బాలికల ఉన్నత పాఠశాలలో వారికి అవసరమైన స్టడీ మెటీరియల్, సీలింగ్ ఫ్యాన్లు, లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ.ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలను దత్తత తీసుకొని మౌలిక వసతులను కల్పించడంతోపాటు విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని ఏడాది పొడుగునా పనిచేస్తుందన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో సేవా రంగంలో ముందంజలో ఉందని, ముఖ్యంగా ప్రభుత్వ విద్యను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ పాఠశాలను హ్యాపీ స్కూల్ గా తీర్చిదిద్దేందుకు ఈ ఏడాది పదవీకాలంలో ఉన్న క్లబ్ ల ఆధ్వర్యంలో ఒక ప్రణాళికను రూపొందించుకొని అభివృద్ధి చేసేందుకు సహాయ సహకారాలు అందించనున్నామని తెలిపారు. అయితే విద్యార్థులు సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా, ఆసక్తిగా చదువుకొని ప్రయోజకులుగా ఎదగాలని సూచించారు. అంతేకాకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం పై ఈ పాఠశాలలో ఇదివరకు చేపట్టిన కార్యక్రమం తగిన ఫలితాలను ఇచ్చిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం తగ్గినట్లు కనిపిస్తుందని ఆమె పరిశీలనలో వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తరగతి గదుల సౌకర్యార్థం ఎనిమిది ట్యూబ్ లైట్లు, ఎనిమిది సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. అదేవిధంగా విద్యార్థుల కోసం 300 నోట్ బుక్స్, 600 బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు రూపా మిట్టల్, కవిత అగర్వాల్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు వైష్ణవి, తేజస్వి కళ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి, క్లబ్ సభ్యులు మూడ శిరీష, డాక్టర్ స్రవంతి చిద్రవార్, స్వప్న అల్రెజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కాబాను సందర్శించాలనేది ప్రతి ముస్లిం జీవిత కల

మజీద్ ఏ అర్ఫత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్

హాజ్ యాత్రకు బయలుదేరిన అబిద్ ను ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదరులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జీవిత కాలంలో ఒక్కసారైన మక్కాలోని కాబాను సందర్శించాలనేది ప్రతి ముస్లింల సంప్రదాయం అని మజీద్ ఏ అర్ఫత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ అన్నారు.ఇల్లందు నుంచి హజ్ యాత్రకు బయలుదేర హబీబ్ ను బుధువారం కొత్తగూడ మండల కేంద్రంలోని మజీద్ ఏ అర్ఫత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ ఆధ్యర్యంలో ముస్లిమ్ సోదరులు కొత్తగూడ చేరుకునే ముందుగానే ఎదురు ఎల్లి పాదయాత్రతో జాతీయ జెండాలతో హిందుస్థాన్ జిందాబాద్ నినాదాల పలుకుతూ ఘనంగా స్వాగతం పలికారు ముస్లిం సోదరులు అభిద్ ను ఇమామ్ ముదస్సిర్,ఎండి యాకుబ్ పాషా, షేక్ పాషా, అక్బర్ పాషా,గౌస్ పాషా,షైక్ సల్మాన్,సయ్యద్,అంజత్ పాషలు పూల మాలలు వేసి శాలువాతో సన్మానం చేశారు .ఈ సందర్భంగా అజ్మీర్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు నుండి తొమ్మిది వేల కిలోమీటర్ల కొన్ని రాష్ట్రాలు మూడు దేశాలు దాటుతూ సుదీర్ఘ ప్రయాణం ఇరాన్, ఇరాక్,కువైట్, దేశాలు దాటుతూ సౌదీఅరేబియా నుండి హజ్ యాత్రకు పది నెలల కటోర పాద యాత్ర పూర్తి చేసుకొని హజ్ యాత్రలోని కాబా దర్శనం చేసుకోవడం సంతోషం అని అన్నారు.వ్యక్తి జీవితకాలంలో ఒక్క సారి అయినా హజ్ యాత్రను దర్శించుకోవాలని ఇస్లాం సిద్దాంతం ప్రస్తుతం ఆర్థికంగా ఉన్నా వాళ్ళు హజ్ యాత్రను దర్శించుకుంటున్నారు ప్రస్తుతం సంప్రదాయం అయినప్పటికి కూడా హజ్ యాత్ర సమయంలో వెల్లేవారని సమాజానికి సమాజానికీ ఒక సందేశాన్ని ఇవ్వాలని తన తపనతో ఈ సాహస యాత్రను చేపట్టడం సమాజంలో స్వార్థం పెరిగి సాటి మనిషి అనికూడా చూడ కుండా ఆస్తుల డబ్బుల కొరకు అన్న, చెల్లి అని చూడకుండా దాడులు అక్రమాలు జరుగుతున్నాయి ప్రజలలో స్వార్థం తగ్గి సాటి మనిషిపై అభిమానం పెరిగి దైవ భక్తి నిండాలని సాహసమైన కటోరా పాదయాత్రను కొత్తగూడ ప్రాంతం నుండి వెళ్ళడం ప్రాంత ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో సద్దాం,ఇమ్రాన్,అసిఫ్,కొత్తగూడ, గంగారం మండల ముస్లీమ్ లు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

పుట్టపాక లో హైస్కూల్ విద్యార్థులకు ఎంన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండలం, పుట్టపాక గ్రామంలో హైస్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మర్రి నర్సిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో బహుమతులను ప్రదానం చేశారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ లతో పాటు స్పోర్ట్స్ ఈవెంట్స్ లో బాలురు, బాలికలకు వేర్వేరుగా సీనియర్, జూనియర్ విభాగాలుగా విభజించి క్రీడలను నిర్వహించారు. వీటిల్లో గెలుపొందిన వారిని ప్రథమ, ద్వితీయ బహుమతులకు ఎంపిక చేశారు. ఇలా ఎంపిక చేసిన వారికి పది వేల రూపాయల విలువైన 160 షీల్డ్స్ ను ఎంన్ఆర్ ట్రస్ట్ సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ మర్రి వసంత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలకు ట్రస్ట్ తరుపున బహుమతులను ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపాక లోని అన్ని గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ తరపున నోట్ బుక్స్, జామెట్రీ బాక్సులను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో తనకి వచ్చిన గౌరవ వేతనం నుండి 5 వేల రూపాయలు ప్రాథమిక స్కూల్ లో విధ్యా వాలంటీర్ కి వేతనంగా , హైస్కూల్ లో హిందీ విధ్యా వాలంటీర్ కు వేతనం కు కూడా, ట్రస్ట్ నుండి సహకారం అందించినట్లు చెప్పారు, విద్యార్థులు దాతల సహకారంతో వచ్చిన అన్ని సౌకర్యాలు ఉపయోగించుకుంటూ, తమ తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. గత సంవత్సరం లో మండలం లోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు, అదేవిధంగా ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియచేశారు, ఈ కృషిని కొనసాగించాలని ఆశించారు. ప్రభుత్వ పాఠశాల లో ఉన్న క్రీడా ప్రదేశాలను ఉపయోగించుకుని ఆటపాటలతో పాటుఅన్ని రంగాలలో విద్యార్థులు ముందంజలో ఉండాలని కోరారు. విద్యార్థులు సోషల్ ఆక్టివిటీస్ లో కూడా పాల్గొంటూ, భవిష్యత్ మార్గ నిర్దేశకులుగా ఎదగాలని ఆశించారు.అనంతరం బహుమతుల ప్రధాన కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం హన్మంతు గారు, మాజీ సర్పంచ్ సామల భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ లు దొంతగానీ పెద్దులు, వర్కాల చంద్రశేఖర్, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్ రెడ్డి, గ్రామ పెద్దలు గజం సత్యనారాయణ, కెనరా బ్యాంక్ మేనేజర్ వీరబాబు, గాజుల అంజయ్య, మర్రి మల్లారెడ్డి, నడికుడి నర్సిహ్మా, నాగరాజు, శివ శంకరాచారీ, ఉపాధ్యాయులు నరేందర్ తదితరులు పాల్గొని బహుమతులను అందజేశారు.

రుద్రూర్ సీఐ జైస్ రెడ్డి రుద్రూర్ లోనే ఉండాలి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండల కేంద్రానికి చెందిన సిఐ జైశ్ రెడ్డి బోధన్ లో నివాసం ఉంటున్నారని రుద్రూర్లో విధులు నిర్వహిస్తున్నారు కావున ఇక్కడే ఉండాలని ప్రజలు కోరుతున్నట్టు చర్చలు వినిపిస్తున్నాయి,రుద్రూర్ మండలంలో ఉండాలని,ఎందుకంటే ఉమ్మడి మండలాల్లోని అనేక గ్రామాల్లో పిడిఎఫ్ బియ్యం మాఫియా మొరం మాఫియా ఇసుక మాఫియా, ప్రతిరోజు రాత్రి పగలు అనే తేడా లేకుండా జరుగుతుందని,నివాసం ఉండడం వల్ల దీనిపై సరైన దృష్టి ఉండబోదనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి,అయితే స్థానికంగా ఇక్కడే ఉంటే శాంతి భద్రతల పర్యవేక్షణ పై ఇలాంటి మాఫియా పై,గట్టి భద్రత ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్టు పలువురు ,ఇప్పటికైనా సీఐ జైష్ రెడ్డి రుద్రూర్ లోనే నివాసం ఉంటే ప్రజలందరికీ మేలు కలుగుతుందని ఉమ్మడి మండల ప్రజలకు మరింత చట్టంపై విశ్వాసం పెరుగుతుందని ప్రజలు కోరుతున్నట్టు చర్చలు వినిపిస్తున్నాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
16-08-2024

అంబటిని సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇటీవలే రిటైర్ అయిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పూల దండలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్ల పర్ల కృష్ణ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ ,పాము ఏసు,పాఠశాల ఉపాధ్యాయులు యస్.శైలజ,ఐ.సుజాత, టి.లక్ష్మి,కె.విజయ పాల్గొన్నారు .విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టడంతోపాటు బహుమతులు ప్రధానం చేశారు.

2010-11 బ్యాచ్ స్నేహితుడు యముడాల మహేష్ జ్ఞాపకార్థం విద్యార్థులకు బహుమతులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్తా - సంస్థాన్ నారాయణపురం

సర్వేల్ గ్రామానికి చెందిన యముడాల మహేష్ యాదవ్ జ్ఞాపకార్థం తో తమ పదవ తరగతి 2010-11 బ్యాచ్ స్నేహితులు,వారు చదువుకున్న జడ్.పి.హెచ్.ఎస్ సర్వేల్ లోని ఈ సంవత్సరం 2023-24 లో పదవ తరగతిలో 9.8జి.పి.ఎ సాధించిన విద్యార్థులకు కట్టెల పల్లవి, ఉప్పరగోని జేశ్వంత్ లకు సన్మానం మరియు రూ 15000/- బహుమతి.మరియు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల పోటీల లోని విజేతలకు బహుమతులు అందజేశారు. దానితో పాటుగా పాఠశాలలోని ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు కట్టెల ఆనంద్(నందు), సూర్వి రాజేష్, యముడాల లింగుస్వామి, ఎల్లంకి శ్రీకాంత్, సిలివేరు రఘుపతి, నందగిరి శివ పాల్గొన్నారు.లి

పుట్టపాక జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పుట్టపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే ఉపన్యాసాలు సాంస్కృత కార్యక్రమాలు జరుపబడ్డాయి గత సంవత్సరము పదవ తరగతి ఫస్ట్ క్లాస్ వచ్చినవారికి పారితోషుము బహుమతి ప్రధానం జరిగాయి ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు గజం భద్రయ్య ప్యాడ్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకుడు గజం భద్రయ్య గ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థుల కు ప్యాడ్ లు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు వారిని శాలవా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్, బూత్ అధ్యక్షుడు నేలికంటి నర్సింహా, ఓబీసీ ప్రధాన కార్యదర్శి గంజి సునీల్, బండమీది రాజు, గుర్జరీ శంకర్, చేరిపల్లి రమేష్, కైరంకొండ నవీన్, ఉపాధ్యక్షుడు గండురీ అంబర్ నాథ్, ముంత మహేష్, రాజు, నర్సింహా, గణేష్, పాల్గొన్నారు

ఘనంగా రామ్ దేవ్ రావ్ హాస్పిటల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల అడుగు జాడల్లో మనం నడవాలి...చీఫ్ గెస్ట్ విక్రమ్ దేవ్ రావ్

దేశ భక్తి గీతం ఆలపించిన అడ్మిన్ మేనేజర్ రమ...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రామ్ దేవ్ రావ్ హాస్పిటల్ ప్రాంగణం లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రార్థన గీతం తో ఈ కార్యక్రమం ప్రారంభించారు. తదనంతరం వందేమాతరం గీతం ఆలపిస్తుండగా కరతాళ ధ్వనుల మధ్య చీఫ్ గెస్ట్ విక్రమ్ దేవ్ రావ్ ఎంతో వేడుకగా జండా వందన%శీ% చేయటం జరిగింది.తదనంతరం విక్రమ్ దేవ్ రావ్ మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం వచ్చి 78 సం లు పూర్తి అయిన సందర్భం గా మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీజీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్,లాంటి మరెందరో గొప్ప మహానుభావుల అడుగు జాడల్లో మనం నడవాలి అని కోరారు. వారు చేసిన త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారు చూపిన బాటలో పయనించాలని, తద్వారా ఉన్నతమైన విలువలు కలిగిన భావి భారత పౌరులగా మనం సమాజం లో ఉండాలని తెలిపారు.అనంతరం డాక్టర్ ఛాయా దేవి (అబ్ట్రిక్స్ అండ్ గైనిక్ హెచ్ ఓ డి) మాట్లాడుతూ మన స్వాతంత్ర్య సమర యోధులు ఎందరో మన కోసం చేసిన ప్రాణ త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదు, సమాజం అన్ని రంగాలలో ఎంతగానో అభివృద్ధి చెందింది అంటే దానికి వాళ్ళు చేసిన త్యాగాలే కారణం అని పేర్కొన్నారు. హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మీరా రావ్, అపర్ణ రావ్ ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భం గా ప్రతి ఒక్కరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.హాస్పటల్ సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ 78సం ల స్వాతంత్ర్య భారతం అన్నీ రంగాలలో ఎంతగానో అభివృద్ధి చెందింది అని, రామ్ దేవ్ రావ్ హాస్పిటల్ గతం లో కంటే ఇంకా మెరుగు గా సమాజ సేవ చేయటం లో ముందడుగు

వేస్తోంది అని హాస్పిటల్ అన్ని విభాగాలలో అభివృద్ధి చెందుతుంది అని, దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరు న ధన్యవాదాలు తెలిపారు. అడ్మిన్ మేనేజర్ రమ మంచి దేశ భక్తి గీతం ఆలపించారు .కన్సల్టెంట్ డాక్టర్స్ డ్యూటీ డాక్టర్స్ కూడా దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ డాక్టర్స్ డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్యామల, డాక్టర్ లోకేష్ రెడ్డి,డాక్టర్ ఆదిత్య, డాక్టర్ ప్రోమోదిని,డాక్టర్ మంజుల(అప్తమాలజీ), డాక్టర్ మంజుల (అబ్ట్రిక్) డాక్టర్ సుధా రాణి, డాక్టర్ శ్రీవిద్య,డాక్టర్ రాధ, డాక్టర్ శ్వేత, అలాగే డ్యూటీ డాక్టర్స్ , నర్సెస్, అడ్మిన్ మేనేజర్లు, గ్రేడ్ 4 విభాగానికి సంబంధించిన సిబ్బంది అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ యోబు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా జనగణమన గీతం తో ఈ కార్యక్రమాన్ని ముగించటం జరిగింది...

సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్న చిన్నారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.మోపాల్,నందిపేట్ కస్తూర్బా పాఠశాలల బాలికలతో పాటు నవీపేట్ జెడ్పి హై స్కూల్ విద్యార్థులు దేశభక్తి గేయాలపై ఎంతో అలవోకగా చూడచక్కని రీతిలో ప్రదర్శనలు చేశారు.ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి అనిల్,జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందిస్తూ,బహుమతులు ప్రదానం చేశారు.ఈ వేడుకల్లో నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ ధర్మపురి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,నగర మేయర్ నీతూ కిరణ్,డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్,జిల్లా జడ్జి కె. సునీత, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది,స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చైర్మన్ అనిల్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్, ఎంప్లాయిస్ జేఏసీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా కేంద్రానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఈరవత్రి అనిల్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఫ్రూట్ బొకే అందజేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టీజీవో జిల్లా అధ్యక్షుడు సంగం అమృత్ కుమార్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ తదితరులు కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు.

నూరు శాతం ఫలితాలు సాధించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం సాధించాలని వక్తలు కోరారు. మండల పరిధిలోని నాగులవంచ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో చదువుకొని పదో తరగతి పరీక్షల్లో 10/10 సాధించాలని వారు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అరుణకుమారి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ, పాము ఏసు, కోలేటి నాగేశ్వరరావు ,మద్దినేని వెంకటేశ్వరరావు ,తోటకూర పుల్లారావు ,ఆలస్యం బసవయ్య,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకర్షించాయి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ముువ్వన్నెల జెండాను డాక్టర్ అల్తాఫ్ జెండా ఆవిష్కరణ చేసినారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులైనటువంటి అతిసార వ్యాధి.డెంగ్యూ చికెన్ గున్యా మలేరియా రాకుండా ముందు జాగ్రత్తగా ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే డ్రై డే నిర్వహించ వలసిందిగా మండల వైద్య సిబ్బందికి ఆదేశించినైనది.సమయపాలన పాటించి వారికి ఇచ్చిన టార్గెట్లను ఫుల్ ఫిల్ చేసుకోవాలని ఆదేశించినారు.ఈ జెండా ఆవిష్కరణలో మండలంలోని వైద్య సిబ్బంది, పల్లె దవఖాన డాక్టర్లు, సూపర్వైజర్లు అందరూ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎగిసిన ముువ్వన్నెల జెండా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ,ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎగరవేసినారు. కార్యక్రమాలలో తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు, నాగులవంచ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలపర్ల కృష్ణ , పాఠశాల ఉపాధ్యాయులు యస్.శైలజ,ఐ.సుజాత,టి.లక్ష్మి,కె.విజయ,గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ ,పాము ఏసు, విక్టోరియా, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల్లో ఎగిసిన జాతీయ జెండా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జాతీయ జెండాను ఎగరవేసినారు. గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేయగా ప్రజాప్రతినిధులు,అధికారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నాగులవంచ గ్రామపంచాయతీ కార్యక్రమంలో.నాగులవంచ గ్రామ పంచాయతీ జరిగిన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రేణుక,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,గ్రామ పెద్దలు వంకాయల పాటి సత్య నారాయణ,పాము యేసు,సిలివేరు సైదులు,కొండా గోఎ,ఆలస్యం బస్వయ,అంబటి సైదేశ్వర రావు,కోలేటి నాగేశ్వరరావ,అంబటి సత్యనారాయణ,సామినేని బాబురావు,గ్రామపంచాయతీ సిబ్బంది వండ్రావ్ గ్రామ పంచాయతీ సిబ్బంది గోపి ,పద్మ ,పుష్ప, యశోద, కొండలరావు ,భాష, నరేష్ గోపి పని రాజు,బుచ్చిబాబు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు. తిమ్మినేని పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో.తిమ్మినేనిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఐకెపి దీపిక గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మల్టీపర్పస్ వర్కర్లు స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 16-08-2024

ఎందరో త్యాగదనుల కృషి ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం

ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్
ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎందరో మహానుభావుల కృషి, పోరాటం, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా 1947వ సంవత్సరంలో స్వాతంత్ర్యం సాధించుకోవడం తోపాటు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక రాజ్యం, శాంతి, అహింసల ప్రాతిపదికపై లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని ప్రభుత్వ సలహాదారుడు హర్కర్ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయంలో గురువారం 78వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారుడు హార్కర్ వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల్ డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల్ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లు హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు హార్కర్ వేణుగోపాల్ మాట్లాడుతూ, ముందుగా దేశ వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న వేళ జిల్లాలో నిర్వహిస్తున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లాల్లా ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, పుర ప్రముఖులకు, అధికారులకు, ఉద్యోగులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పిస్తున్నామన్నారు.సుధీర్ఘ పోరాటాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు, అభిప్రాయాలకు దక్కిన అపురూప కానుక మంచిర్యాల ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో, ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందించేందుకు పరిపాలన సౌలభ్యం కొరకు ప్రభుత్వ అధికారులు నిరంతరం జిల్లాలో పర్యటిస్తూ, ప్రభుత్వ పథకాలను పర్యవేక్షిస్తూ, అభివృద్ధిలో జిల్లాను ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనే లక్ష్యంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యచరణలో భాగంగా 6 గ్యారంటీలలోని మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంలో జిల్లాలో ఇప్పటి వరకు 86 లక్షల 32 వేల మంది మహిళలు లబ్ది పొందారని, ఈ పథకంతో నిత్యం ప్రయాణించే మహిళలకు సగటున నెలకు 4 వేల రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. అర్హులైన లబ్దిదారులకు 500 రూపాయలకే రాయితీ సిలిండర్ అందించడం జరుగుతున్నదని, మహిళలకు నెలకు 2500 రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని తెలిపారు.డిసెంబర్ 28, 2023 నుండి జనవరి 6, 2024 వరకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో 2 లక్షల 58 వేల 213 దరఖాస్తులు స్వీకరించి, వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయబడివని అన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడం,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 1672 ప్యాకేజీల సేవలతో నిరుపేద కుటుంబాలకు సంవత్సరానికి 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక రక్షణ అందించడం జరుగుతుందని వివరించారు. నగదు రహిత చికిత్స, రోగికి ఉచిత ఆహారం, రవాణా చార్జీలు చెల్లించడంతో పాటు 126 రకాల చికిత్సలకు ఒక సంవత్సర కాలం ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని, డిసెంబర్ 2023 నుండి జూలై-2024 వరకు జిల్లాకు చెందిన ప్రజలకు 9 వేల 382 శస్త్రచికిత్సలకు గాను 18 కోట్ల 55 లక్షల రూపాయల విలువ గల వైద్యం అందించడం జరిగిందని తెలిపారు.గృహజ్యోతి పథకం క్రింద అర్హత గల లబ్దిదారుల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో భాగంగా మార్చి నుండి జూలై వరకు 19 కోట్ల 17 లక్షల రూపాయల రాయితీ ఇవ్వడం జరిగిందని,విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని 478 ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, మూత్రశాలలు, విద్యుదీకరణ, మరమ్మత్తులు చేపట్టి, సకల సౌకర్యాల నడుమ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద అర్హత గల వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు త్వరలోనే కార్యవరణ విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించే విధంగా రూపొందించిన మహిళా శక్తి పథకంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ తయారీకి అవకాశం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా మైక్రో ఎంటర్ప్రైజెస్, మీ-సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, క్యాంటీన్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాలు, పాడి పశువులు, చేపలు, కోళ్ళ పెంపకం, మిల్క్ పార్లర్ ఇతరత్రా యూనిట్ల మంజూరు కొరకు అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హత గల యూనిట్ల ఏర్పాటుకు అవకాశం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడం కోసం జిల్లా అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తున్నదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో 80 వేల 193 మంది రైతులను రైతుభీమా ప్రయోజనం క్రింద చేర్చడం జరిగిందని, రైతు రుణమాఫీ పథకం మొదటి విడతలో 28 వేల 392 మంది రైతులకు 150 కోట్ల రూపాయలు, రెండవ విడతలో 14 వేల 365 మంది రైతులకు 139 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా పంట దెబ్బతిన్న 370 మంది రైతులకు పంట నష్టపరిహారం క్రింద 24 లక్షల రూపాయలు నిధులు విడుదల చేయడం, 2024-25 సంవత్సరానికి గాను 1 వేల 800 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ తోటలు పెంచడం లక్ష్యంగా నిర్ధారించి, ఇప్పటి వరకు 475 ఎకరాలకు పరిపాలన అనుమతులు పొందడం జరిగిందని, సూక్ష్మనీటి సేద్యం పథకం క్రింద ఆయిల్ పామ్ తోటలు సాగు చేసేందుకు 900 ఎకరాలు డ్రిప్ లక్ష్యం కాగా 113 ఎకరాలకు పరిపాలన అనుమతులు పొందడం జరిగిందని తెలిపారు. వెదురు పథకం క్రింద 25 ఎకరాల బ్లాక్, 5 వేల 300 మొక్కలు బొండరీ తోటల పెంపకం కొరకు లక్ష్యం కాగా 17 ఎకరాల బ్లాక్, 2 వేల 600 బొండరీ తోటల పెంపకం ప్రగతిలో జిల్లాలో 1 వేయి 188 సహకార సంఘములు రిజిస్ట్రేషన్ చేయబడినవని, 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని 89 పరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగిలో 77 కోట్ల రూపాయల విలువ గల 35 వేల 550 మెట్రిక్ టన్నులు వరిధాన్యం సేకరించడం జరిగిందన్నారు. అనంతరం వివిధ శకటాల ప్రదర్శన నిర్వహించారు, పాఠశాలలోని పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించే జాతీయ గీతాలాపనలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాళ్లు ప్రత్యేకంగా నిలిచాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల చిత్రవిభాగంలో సంపత్‌కు పురస్కారం

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య నాగార్జున యూని వర్సిటీ ఆధ్వర్యంలో పలు విభాగాల్లో ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్ తీసిన చిత్రాలకు నేచర్ వైల్డ్ లైఫ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభా పురస్కారం లభించింది.ఈ ఫోటోగ్రఫీ పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు. ఫోటోగ్రఫీ పోటీలకు సంబంధించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి కె.గంగాధర్ రావు విజేతలను గురువారం ప్రకటించారు.ఈనెల 19వ తేదీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో సంపత్ పురస్కారాన్ని అందుకొన్నారు. ఈ సందర్భంగా సంపత్ ను పలువురు అభినందించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

78వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహించారు.వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల లతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలస్థాయి గ్రామస్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు హాజరైనారు. పలు శాఖల కార్యాలయాల వద్ద మహాత్మా గాంధీ, అంబేద్కర్,చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శంకర్, ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహసీల్దార్ ధన్వాల్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సహకార సంఘాల వద్ద సొసైటీ చైర్మన్లు,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సెక్రటరీలు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం గ్రామస్తులకు అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.దీంతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

జాతీయతను చాటుతున్న దృశ్యాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు చోట్లలో చిన్నారులు,మహిళలు తమ జాతీయ భావాన్ని ఈ విధంగా వారి వేష ధారణలతో వ్యక్త పరుస్తున్నారు.78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని పలుచోట్లలో పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం త్రివర్ణానికి సంబంధించిన వస్త్రాలు,అలంకరణలతో ఆకట్టుకున్నారు. పంద్రాగస్టు అనగానే ఒక పండుగ వాతావరణాన్ని సంతరించుని పాఠశాల ప్రాంగణాలు త్రివర్ణ పతాక తోరణాలతో సుందరంగా అలంకరించు కోవడం, అందుకోసం సిద్ధపాటుగా తెల్లవారుజామునే లేచి ఈ జాతీయ పండుగకు తగిన విధంగా ముస్తాబు చేసుకోవడం అందరిలో మక్కువ నింపుతుంది.ఈ నేపథ్యంలో వారి వస్త్రాధారణలో సైతం మూడు రంగుల జెండా ప్రతిబింబించే విధంగా తమదైన శైలిలో సిద్ధపడటం గమనార్హం.కాషాయం,తెలుపు,ఆకుపచ్చ ఈ మూడు వర్ణాలతో అలంకరించుకున్న వీరు అందరిని ఆకర్షించే విధంగా కనిపించడం జాతీయ భావాన్ని మరింత వ్యక్తపరిచేలా చేసింది.

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో...

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోట గల్లీలో గల బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్ వీల్ క్లబ్ 315 డిస్ట్రిక్ట్ చైర్మన్ మామిడిపూడి ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రూపా మిట్టల్, కవిత అగర్వాల్, శిరీష, స్వప్న ఆల్రేజా తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో...

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నేషనల్ హ్యూమన్ రైట్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నేషన్ ఉమెన్ రేట్స్ నాలుగో వార్షికోత్సవం జరుపుకుంటూ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బిల్లా సాయి బాబా చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గం ఆర్. భాస్కర్ రాజు, కో కన్వీనర్ నవీన్, జిల్లా కార్యదర్శి సతీష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

జిజిహెచ్ లో ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రవీంద్ర నాథ్ సూరితో కలిసి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ 78వ భారత స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిజామాబాదులో జాతీయ జెండాను ఆవిష్కరించి సామూహిక జాతీయ గీతాలాపనను నిర్వహించారు. డాక్టర్ రవీంద్ర నాథ్ సూరి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల, స్వాతంత్ర వీరుల త్యాగ ఫలితంగా ఈ దినోత్సవం జరుపుకుంటున్నామని మనం ఎప్పుడూ వారి త్యాగాన్ని స్మరించుకుంటూ వారికి నివాళులర్పించాలని తెలిపారు. ఇకపోతే గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతో అభివృద్ధి చెందాయని, ఇది గొప్ప మార్పు అని, దీనివలన పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన సూపరింటెండెంట్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం అనగానే ఎంతోమంది త్యాగాలు గుర్తొస్తాయని, అలాగే తొలి స్వతంత్ర సంగ్రామం అయిన1857 సిపాయిల తిరుగుబాటు నుంచి మొదలు పెడితే 1947 సంవత్సరంలో స్వతంత్రాన్ని సాధించినంత వరకు నిరంతరంగా సాగిన ఈ వంద సంవత్సరాల పోరాటంలో ఎంతోమంది భారత స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగాలు చేసిన త్యాగమూర్తులను గుర్తు చేసుకొని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దాదాపుగా నాలుగు తరాలుగా పోరాడి మనకు ఈ స్వతంత్రం తీసుకురావడం జరిగిందని అన్నారు. స్వరాజ్యం నా జన్మ హక్కు అని బాలగంగాధర్ తిలక్ మనకు ఒక నినాదాన్ని ఇచ్చారని, సత్యాగ్రహం ద్వారా మహాత్మా గాంధీ మనని ముందుకు నడిపించారని, సత్యాగ్రహంతో పాటు మన వెన్నంటే మాక్కూడా పవర్ ఉంది మేము కూడా ఆర్మీని ఏర్పాటు చేసుకోగలం అని మన సుభాష్ చంద్రబోస్ నిరూపించారని వివరించారు. కావున మన సమరయోధులందరికీ ధన్యవాదాలు, నివాళులు అర్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదన్నారు. ఈ విజయాలకు స్ఫూర్తి మనందరి ఐకమత్యమే అని, ఇలాగే ఐకమత్యంతో ఉంటూ ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని, మిగిలిన అన్ని రంగాలలో అత్యున్నత స్థాయిలో మన భారతదేశం నిలవాలని కోరుకుంటున్నానని అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్న ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి స్థానిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇటీవల పలువురు ప్రజాప్రతినిధులు తమ పదవి కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని ఎడపల్లి స్థానిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజలింగం అన్నారు.ఈమేరకు ఎడపల్లి మండల కేంద్రంలో రైతువేధికలో గురువారం మాజీ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై వంశీకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు రాజలింగం మాట్లాడుతూ... సంఘ ఆవిర్భావం నుండి 3 అక్టోబర్ 1984లో ప్రారంభం అయిన నాటి నేటి వరకు సంఘం ఆధ్వర్యంలో జరిపిన కార్యక్రమాలపై క్లుప్తంగా వివరించారు. గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ప్రగతి పాఠశాల స్థాపన,27 సంవత్సరాల చరిత్ర, 2010లో జరిపిన సిల్వర్ జూబ్లీ, మంత్రి పాల్గొనడం,

గ్రామంలో పలు ప్రాంతాల్లో సిమెంటు బెంచీల ఏర్పాటు, బస్ షెల్టర్ నిర్మాణం, పాఠశాలలకు బెంచీలు, కుర్చీలు , ప్రైజులు, మెరిట్ విద్యార్థులకు నగదు, పంపిణీ,2019 నుండి మట్టి గణపతుల ఉచిత పంపిణీ, కరోనా వారియర్స్ కు సన్మానం తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. అనంతరం తాజా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజితయాదవ్, తాజా మాజీ ఎంపీపీ శ్రీనివాస్, ఎడపల్లి సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఎంపీటీసీలు నాయుడి స్రవంతి, షేక్ బాబా, గుంజరి మనీషా రెడ్డి లతో పాటు వార్డు సభ్యులు తదితరులను శాలువలు, పూలమాలలతో సన్మానించి

మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.సంఘ సేవలను ప్రశంసించడంతో పాటు సంఘానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉద్యోగుల సంఘం కార్యదర్శి కిషోర్ కుమార్, కోశాధికారి సత్యనారాయణ తో పాటు మాజీ సర్పంచులు ఎల్లయ్యయాదవ్, శంకర్ నాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల యాదిలో గౌడ గీతన్నల చైతన్య యాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గౌడ గీతన్నల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర నిర్వహించనున్నట్లు రాష్ట్ర కమిటీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని నాందేవాడ తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇందులో రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్రాములు, జిల్లా నాయకులు కోయెడ నర్సింలు గౌడ్, శ్రీరామ్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 2వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే గౌడ - గీతన్నల చైతన్య యాత్ర అమరుల యాదిలో జరపాలని తలపెట్టిందన్నారు. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా అమరుల యాదిలో గౌడ - గీతన్నల చైతన్య యాత్రను ఈనెల 16 తారీఖున బోధన్ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ప్రారంభ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ పాల్గొంటున్నారన్నారు. ఈ యాత్రలో వివిధ మండలాలు తిరుగుతూ జిల్లా మొత్తంగా గీతన్నల సమస్యలు తెలుసుకుంటూ గీత కార్మికులను చైతన్యం చేస్తూ గౌడ-గీత కార్మికులను కలుస్తూ బోధన్ నుంచి రుద్రూరు, వర్ని, మోస్రా, కొత్తపేట, నిజామాబాద్, మాక్లూర్, నందిపేట, డొంకేశ్వర్, ఆలూర్, ఆర్మూర్, వేల్పూర్, మోర్తాడ్, కమ్మర్పల్లి, భీమ్గల్,

భీంగల్ మండలం మేండోరలో ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని గౌడ గీతన్నలను తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

వీధి వీధి ,వాడవాడలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలతో పాటు గ్రామాలలో, వీధి వీధి, వాడవాడలలో మువ్వన్నెల జెండాలు రెప రేపలాడాయి. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని అధికారులు, అనాధికారులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల, వ్యాపార సంస్థల, విద్యా సంస్థల ముఖ్యులు అందరూ తమ తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండాకు వందనం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో ర్యాలీలు నిర్వహించారు. దేశభక్తి డీజే పాటలతో దేశభక్తి నినాదాలతో ఘనంగా ర్యాలీలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో దేశభక్తి గీతాలపై డాన్స్ చేయడం పలువురు దేశభక్తులను ఆకట్టుకుంది. చిన్న ,పెద్ద, కుల, మతాలకతీతంగా అందరూ స్వతంత్ర వేడుకల్లో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ ,ఆర్ డి ఓ కార్యాలయం ఆవరణలో ఆర్డీవో రమేష్ రాథోడ్, తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ వరప్రసాద్ ,ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో బషీరుద్దీన్, తోపాటు డివిజన్ కేంద్రంలోని అన్ని కార్యాలయాల్లో సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో అధ్యక్షుడు బైరి సుధాకర్ గౌడ్ తోపాటు అన్ని కుల సంఘాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థ లు, స్వచ్ఛంద సంస్థలు, తమ తమ కార్యాలయాల ముందు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనాధికారులు, ప్రజాప్రతినిధులు, దేశభక్తులు, అందరూ, పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డ్స్

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా

78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిద్దిపేట పోలీస్ శాఖలో హెూంగార్డుగా నిధులు నిర్వహిస్తున్న జి మధుసూదన్ 93 హెూంగార్డ్ ఆఫీస్. ఉత్తమ సేవలు అందించిన రాష్ట్ర రోడ్లు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారిచే ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది. ఉత్తమ డ్రైవర్ గా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఎండి యూసుఫ్ మంత్రివర్యులు. రాష్ట్ర రోడ్ రవాణా శాఖ మంత్రి అవార్డు అందుకున్న సందర్భంలో 1985.-86 బ్యాచ్ మిత్రులు లోకసత శ్రీనివాస్. రమేష్ కొత్వాల్. సుభాష్. జ్ఞాని. రవీంద్రారెడ్డి చారి. మార్కండేయ. శంకర్ లింగం. పరమేశ్వర్. వీరేశం.వేణు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది

ప్రెసిడెన్సి స్కూల్లో వివిధ కళా ప్రదర్శనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రూరల్ మండల పరిధిలోని మోపాల్ లో గల ప్రెసిడెంట్ స్కూల్లో విద్యార్థులచే వివిధ కళా ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు.78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలబాలికలు తమ కళానైపుణ్యంతో 'ఆర్టికులేట్"అనే వినూత్న ప్రయత్నంతో చిత్రలేఖనం,పాట పెయింటింగ్,గ్లాస్ పెయింటింగ్, సాండ్ ఆర్ట్స్ వంటి అంశాలతో ప్రస్తుత ప్రపంచం ఎదురుకుంటున్న సమస్యలు,వాటి పరిష్కారాలను అద్భుతంగా ప్రదర్శించారు. వీటితో పాటు నీతి ఆయోగ్ ద్వారా అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంబించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అటోమెటిక్ సెన్సార్ లాక్, బూమ్ బారియర్,గ్యాస్ లీకేజ్ సిస్టమ్, టెంపరేచర్ డిటెక్షన్ సిస్టమ్, హుమనాయిడ్, 3డి ప్రింటర్ మాగ్నెటిక్ మిక్చర్,వాయిస్ కంట్రోల్డ్ కారు,ఇంటెలిజెంట్ రెయిన్ డిటెక్షన్ సిస్టమ్ వంటి ప్రాజెక్టులతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో విదార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల చెయిర్ పర్సన్ శమంతా రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్. పవనకుమార్ విద్యార్థులను, ఉపాద్యాయులను అభినందించారు.

నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు.క్లబ్ సభ్యులంతా జాతీయ జెండాకు వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైర శేఖర్,మండే మోహన్,ప్రమోద్ గౌడ్,చింతల గంగదాస్,రవి నాయక్,గోవిందరాజు,జయపాల్,మోతుకూరి శివ భాను తేజ గౌడ్,భాస్కర్ గౌడ్, ఇంగు శ్రీనివాస్,మహేందర్,సుభాష్ వాగ్మారే,రవిబాబు,సంజీవరెడ్డి,లూక్ రవికుమార్,మల్లెపూల నరసయ్య,రాజ్ కుమార్,రవి చరణ్ రెడ్డి, సురేందర్, కొత్తూరు సుదర్శన్,మల్లేష్,కత్తుల రాజేష్, గంగారెడ్డి,షేక్ అహ్మద్,అనిల్,అహమద్ అలీ ఖాన్,ప్రీతం రెడ్డి,క్లబ్ పిఆర్ఓ ప్రసాద్ పాల్గొన్నారు.

శనివారం బోధన్ బంద్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో శనివారం బంద్ పాటించాలని హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పట్టణంలోని హనుమాన్ వ్యాయామశాలలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బంగ్లాదేశ్ లో మైనార్టీ హిందువులపై జరుగుతున్న హింసకాండకు నిరసనగా పట్టణ వ్యాపార సముదాయాలు, విద్యా సంస్థలు అందరూ స్వచ్ఛందంగా బంద్ పాటించి, బంగ్లాదేశ్ లోని మైనార్టీ హిందువులకు బాసటగా నిలవాలని కోరారు. శనివారం సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

స్థిరత్వంతో అడుగు ముందుకు

రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలి

సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఇప్పటివరకు అనేక ఒడిదొడుకులను అధిగమించి, స్థిరత్వంతో అడుగు ముందుకు వేస్తుందని, సింగరేణి ఉద్యోగులు,అధికారులు అందరూ సమిష్టిగా శ్రమించి, రక్షణతో కూడిన ఉత్పత్తిని ఉత్పాదకతను సాధించాలని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. గురువారం 78వ దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియాలోని అన్ని గనులు,విభాగాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని గనులు,విభాగాలలో సింగరేణి ఉన్నతాధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,వేడుకలు నిర్వహించారు.ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా గాంధీజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి,నివాళులు అర్పించి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ముందుగా అందరికీ దేశ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులుగా మనం ఎంతో గర్వపడే విధంగా నేడు భారతదేశం ప్రపంచ దేశాల్లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని తెలిపారు. అనంతరం సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమాల గురించి వివరించారు. సింగరేణి యాజమాన్యం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఉద్యోగుల భార్యాపిల్లలకు, చుట్టుపక్కల గ్రామాల భూ నిర్వాసితుల మహిళలకు, సింగరేణి సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభించుకున్నామని తెలిపారు. అనంతరం ఏరియాలోని వివిధ గనుల నుండి ఎంపిక చేసిన 13మంది ఏరియా ఉత్తమ కార్మికుల దంపతులను ఘనంగా సన్మానించి,బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా పట్టణంలోని సింగరేణి పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్, ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సిఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, చేసే గ్రూప్ ఏజెంట్ రామదాసు ఏరియా డివైపిఎం ఎండి ఆసిఫ్, జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది,ఏరియా ఉన్నతాధికారులు, అధికారులు,యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామభివృద్ధి కమిటీపై చేసిన ఆరోపణలు నిరాధారం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ పై చేసిన ఆరోపణలు నిరధారమని అధ్యక్షులు బాగారెడ్డి యాదవ్, కోశాధికారి కొండ్ర వెంకటి లు పేర్కొన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గురువారం పట్టణంలోని మహాలక్ష్మి మందిరంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. గ్రామభివృద్ధి కమిటీలో 60లక్షలకు పైగా నిధులు దుర్వినియోగం అయినట్లు సోమవారం జరిగిన కమిటీ సమావేశంలో కార్యదర్శి ఆరోపించడంతో గురువారం బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఖండించారు. బోధన్ గ్రామాభివృద్ధి కమిటీలో ఎటువంటి నిధులు దుర్వినియోగం కాలేదని స్పష్టం చేశారు. సమావేశంలో పదవి భాద్యతలు చేపట్టినప్పటి నుండి ఆదాయ, వ్యయాల వివరాలను సభ్యులకు వివరించడం జరిగిందన్నారు. చేసిన ఆరోపణలను రుజువు చేయాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు రుద్ర సత్యనారాయణ, గుమ్ముల సాయిరెడ్డి, గంగుల దేవిదాస్, వీరన్న, మాసుల శ్రీనివాస్, పూజారి లింగం, గుంత గంగాధర్ పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో వీక్లీ మార్కెట్లోని హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ ప్రాజెక్టు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న సఖీ కేంద్రంలో జాతీయ జెండాను ఎదురవేశారు. అనంతరం గౌతమ్ నగర్ లోని అందులో పాఠశాలలో,బైపాస్ రోడ్డులో గల జిల్లా అందుల వనరుల కేంద్రంలో జాతీయ జెండాను ఎగరవేశారు.మారుతీ నగర్ లోని మానసిక దివ్యాంగుల పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఇందులో భాగంగా స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భాను ప్రియ,స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి,కమిటీ చైర్మన్ బాబు గౌడ్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, సభ్యుడు టి.సుధాకర్,రిటైర్డ్ ఏఎస్ఐ జీవన్,పాఠశాల సిబ్బంది,దివ్యాంగులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక రోటరీ నగర్ లో గల నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ భవన్ లో రోటరీ క్లబ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధ్యక్షుడు బిరెల్లి విజయరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా అధ్యక్షుడు విజయరావు జెండాను ఆవిష్కరించి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కృషి వల్ల స్వతంత్రం ఏర్పాటు చేసుకోవడం జరిగినదని, నేటి యువత దేశ సార్వభౌమత్వానికి కాపాడటంలో కీలకపాత్ర పోషించడం అవసరం ఎంతో ఉందని దేశభక్తిని పెంపొందించుకునేందుకు యువత ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వేద్ ప్రకాష్ మిట్టల్ హాజరు కాగా కార్యదర్శి గంగారెడ్డి,కోశాధికారి భరత్ పటేల్, జయంతి పటేల్,ఆకుల సందీప్,పార్సి రాజేశ్వర్,పురుషోత్తం పటేల్ సభ్యులు పాల్గొన్నారు.

ఎట్టి పరిస్తితిలోను సమావేశం ఏర్పాటు చేయాల్సిందే



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గ్రామాభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయాల్సిందేనని గ్రామభివృద్ధి కమిటీ కార్యదర్శి సూర్యనారాయణ, కుల సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. పట్టణంలోని మహాలక్ష్మి మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రామభివృద్ధి కమిటీ సమావేశంలో చెప్పిన విధంగా శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. గురువారం కమిటీ కార్యదర్శి సూర్యనారాయణ, పెద్దలు కర్నె హన్మంత్ రావు, ప్రతినిధులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గురువారం అధ్యక్షులు, కోశాధికారి, ఉపాధ్యక్షులు, ప్రతినిధులు పట్టణంలోని మహాలక్ష్మి మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం నిర్వహించాల్సిన గ్రామభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించడం లేదని తెలపడం సరికాదన్నారు. సోమవారం చేసిన తీర్మానం ప్రకారం శుక్రవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉద్మీర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్ల కూతురిని చంపిన తండ్రి...

కూల్ డ్రింక్ లో పురుగుల మందు కలిపి హత్య

ఆలస్యంగా వెలుగులోకి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్జిల్లా వెల్దుర్తి పంచాయతీ పరిధిలోని శేరీల గ్రామంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.శేరీల గ్రామానికి చెందిన ఇక్కిరి సౌందర్య, శ్రీశైలం దంపతులకు ఒక కుమారుడు,కుమార్తె నిఖిత (9) ఉన్నారు.వారి కుటుంబం చాలాకాలంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది.ఈ క్రమంలో.ఎప్పుడో చేయాల్సిన కూతురి పెళ్లి గురించి శ్రీశైలం అతిగా ఆలోచించడం ప్రారంభించాడు. ఆమెను చంపేయడమే ఈ సమస్యకు పరిష్కారంగా భావించాడు.మే 31న కూల్డ్రింక్లో పురుగుల మందు కలిపి తీసుకొచ్చి ఆ పాపతో తాగించాడు.తీవ్ర అస్వస్థతకు గురైన బాలికను కుటుంబసభ్యులు హైదరాబాద్లోని నిలోఫర్ ఆస్పత్రిలో చేర్చారు.నాలుగురోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆ పాప.జూన్ 3న చని పోయింది. నిఖిత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.బుధవారం శ్రీశైలాన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా.కోర్టు అతడికి రిమాండ్ విధించింది.కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే ఆ పాప పాలిట కాలయముడయ్యాడు.

అక్షర ఆణిముత్యానికి ఆర్థిక సాయం

నంద్యాల చంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ల్యాప్ టాప్ బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన రాగుల సాయికుమార్ కు జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ర్యాంకు సాధించినందుకు గాను క్యాప్షన్ సెక్యూరిటీ వారు నంద్యాల చంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లాప్ టాప్‌ను అందించారు. ఈ మేరకు చల్మెడ గ్రామానికి చెందిన రాగుల సాయి కుమార్ పై చదువుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల వలన సతమతమవుతుండడంతో నంద్యాల చంద్రారెడ్డి ట్రస్ట్ వారు క్యాప్షన్ సెక్యూరిటీ అనుబందంతో అతని రూ. 70000 విలువచేసే లాప్ టాప్ అందించారు. ఈ సందర్భంగా నంద్యాల నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ రాగుల సాయికుమార్ జెఈఈ మెయిన్స్ మంచి ర్యాంక్ సాదించి ఆర్థిక ఇబ్బందులతో వెనకడుగు వేయడంతో అతనిని ముందుకు తీసుకవెళ్ళడానికి అతని సహాయం చేసిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నరసింహారెడ్డి , రాగుల బాబు, నంద్యాల చంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
16-08-2024

తుంగతుర్తి లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న అధికారులు

టైమ్స్ అఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పట్టణంలోనే సివిల్ జడ్జి కోర్టులో ఫర్హీన్ కౌసర్ ముఖ్యఅతిథిగా జెండా ఎగరవేశారు, అనంతరం విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేశారు. పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు రంగుల జెండాను ఎగరవేశారు. ఎమ్మార్వో జెండా ఎగరేశారు. అగ్రికల్చర్ అధికారి జగ్గు నాయక్. ఎంపీడీవో కార్యాలయం. డిఈ. ఎంఈఓ ఆఫీస్ బోయిని లింగయ్య మూడు రంగుల జెండాను ఎగరవేశారు. ఏపీవో, ఏపీఎం,పలు కార్యాలయాల జెండాలను ఘనంగా ఎగరవేశారు. జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్చార్జి డాక్టర్ జెండా ఎగురవేశారు. వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుడిపాటి సైదులు గారు జండాను ఎగర వేశారు పట్టణంలో పలు వీధులలో జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజాప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 గనిపై గురువారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆదేశాల మేరకు యూనియన్ శ్రేణులు 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు గని ఆవరణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మిఠాయిల పంచి పెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి అధికారులకు, ఉద్యోగులకు, యూనియన్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, ప్రతి ఒక్కరికి 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేడ సమ్మయ్య, పైడిపల్లి శ్రీకాంత్, ఈదునూరి బాపు, సోగాల కన్నయ్య, ఎర్రవెల్లి శంకర్, పిట్టల శివ, రాజ్ కుమార్, తుమ్మ రాజేశం, అట్ల శీనివాస్, పాండే, చిలగాని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జాతీయ నాయకుల వేషధారణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ నాయకుల వేశధారణ వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గురువారం పట్టణంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాల, పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషధారణ పలువురిని ఆకట్టుకుంది.దేశ స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాటం చేసినం మహనీయులను స్మరిస్తూ, ప్రదర్శించిన జాతీయ నాయకుల వేష ధారణ పలువురిని ఆకర్షించింది.విద్యార్థులు మహాత్మా గాంధీ,అల్లూరి సీతారామరాజు,భరతమాత,సరిహద్దు సైనికులు వంటి వారి వేషధారణతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్వాతంత్ర్య వేడుకల్లో అగ్రభాగాన నిలిచాయి.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

జెండా ఆవిష్కరణ చేసిన పద్మశాలి సంఘం అధ్యక్షులు.

ఐటిపాముల రవీందర్



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరిజిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఐటిపాముల రవీందర్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జండా ఆవిష్కరణ చేసి నారు. రవీందర్ మాట్లాడుతూ స్వాతంత్రం పోరాటంలో మాతృభూమి కోసం తన. దాన.మాన ప్రాణాలను త్యాగం చేసిన భరతమాత ముద్దు బిడ్డలకు. వందనం అభివందనాలు. తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశం కార్యదర్శి రాపోలు శ్రీనివాసు మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి డి సంతోష్. ఐటిపాముల కుమార్ మిర్యాల శ్రీను యూత్ అధ్యక్షులు మిరియాల శ్రీను ఎలగందుల లెనిన్ గంజి నారాయణ దొంత శంకరయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణం, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు,ప్రజలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా, ముఖ్య అతిథులుగా వివిధ రాజకీయ పార్టీల నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ కె శశిధర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా పట్టణం లోని అన్ని రాజకీయ పార్టీలు, వర్తక, వాణిజ్యసంఘాలు, స్వచ్ఛంద, ఇతర సంఘాలు, పట్టణ ప్రజలు వాడవాడలా, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మార్కెట్ ప్రాంతంలోని భగత్ సింగ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, మార్కెట్ ప్రాంతంలో కల సంజయ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నార్లాపూర్ లో సోత్కు సుదర్శన్ లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, వేడుకలు నిర్వహించారు.పట్టణంలోని టిఎన్టియుని కార్యాలయంలో టిడిపి పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు బి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం పార్టీ శ్రేణులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ

కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎండి షరీఫా, వాసాల సంపత్, వారం రాజు, కరిడ తిరుపతి, కిష్టయ్య, ఆర్ జయ, సుకన్య, జూపాక సంధ్య, సుగుణ, భాగ్య, ఐద లక్ష్మీ, రసూల తదితరులు పాల్గొన్నారు.బిజెపి ఆద్వర్యంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి మార్కెట్ ప్రాంతంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,. బిఎంఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు దొనికన రమేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, నాయకులు మాసాడి రవీందర్, అచ్చ ప్రదీప్ కుమార్, రాము, ఎర్రం సాగర్, కొమురయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐఎన్టీయుసి ఆద్వర్యంలో యూనియన్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమ్మయ్య ,హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ , ఏఐటియుసి కార్యాలయంలో బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్,సిఐటియు కార్యాలయంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి , ప్రజలకు 78వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. . పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలోని ఫోటో భవన్లో పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మిఠాయి పెంచి ,పెట్టి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆడెపు అశోక్ కుమార్, బద్రి సతీష్, ఎంవి సత్యనారాయణ, ఆర్ సుజిత్, నక్క పవన్, లక్కిరెడ్డి అనిరుద్ రెడ్డి, పసుల రవి, బాధవత్ కృష్ణ, కందుకూరి శ్రీకాంత్, బన్నీ శివ, రామసాని సురేందర్, సల్లూరి శంకర్, జూపాక సది, వంశీ, ఆర్కేపి ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్ రాజయ్య భవనం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు కామెర దుర్గారాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బండారి రాజేశం, బియ్యపు పద్మ నాయకులు ఆర్ వెంకన్న, ఆ జనార్ధన్, జెట్టి మల్లయ్య, మహిళా నాయకురాలు రాసపల్లి రేఖ, బి స్వప్న, స్వర్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్, జనగామ ప్రణయ్, తేజ, సుంకరి శ్రీనివాస్, జె సమేందర్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జెండా సాక్షిగా ఆర్డీవో (బూట్లు) మోసిన అటెండర్ (సబార్డినేటర్)!

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పంద్రాగస్టు (స్వాతంత్ర దినోత్సవ) వేడుకల్లో అవమానకర సంఘటన చోటు చేసుకుంది. జెండాకు వచ్చిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రజలు, తదితరులు చెప్పులు, షూలు వదిలి కింద విడిచి వెళ్ళగా, ఒక బాధ్యత గల హోదాలో ఉన్న ఆర్డిఓ మాత్రం ఏకంగా షులు వేసుకొని గద్దెనెక్కడం చర్చనీయాశంగా మారింది. ఈ అధికారి ఎవరైనా ఏదైనా అత్య వసరమై ఫోన్ చేస్తే నేను బిజీగా ఉన్నానని, ఫోన్ కూడా లిఫ్ట్ చేయనని పలుమార్లు పలువురికి కార్యాలయానికి వెళితే చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక బాధ్యత గల హోదాలో ఉండి డివిజన్ బాస్ అయిన ఈయనపై ఇప్పటికే బాన్సువాడ డివిజన్ వ్యాప్తంగా పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎందరో మహనీయులు పోరాటాలు చేసి పలువురు ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన స్వాతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న తరుణంలో సాక్షాత్తు మండల మెజిస్ట్రేట్ కార్యాలయమైన తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో షూలు ధరించి రావడం, తర్వాత పలువురు చెబితే షూలు పక్కన విడిచిపెట్టకుండా జెండా గద్దె వద్దే వదిలి వేయడంతో కార్యాలయ సవాడినేటర్ షూలు తీసుకెళ్లడం చూసి పలువురు ఆశ్చర్యం అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి,

లోతుగా ఆర్డిఓపై విచారణ చేయించాలని, ఆకస్మికంగా ఆర్డీవో కార్యాలయాన్ని ఉన్నతాధికారులు పరిశీలిస్తే మరిన్ని వాస్తవాలు బహిర్గతం అవుతాయని పట్టణ వాసులు, డివిజన్ ప్రజలు, కోరుతున్నారు.

వలిగొండ రజక సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో జెండా ఆవిష్కరణ

జెండా ఆవిష్కరణ చేసిన రజక సంఘం అధ్యక్షులు మైసాల్ల నరసింహ మేస్త్రి.

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరిజిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని రజక సంఘం అధ్యక్షులు మైసాల్ల నరసింహ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జండా ఆవిష్కరణ చేసి నారు. మైసాల్ల నరసింహ మాట్లాడుతూ స్వాతంత్రం పోరాటంలో మాతృభూమి కోసం తన. దాన.మాన ప్రాణాలను త్యాగం చేసిన భరతమాత ముద్దు బిడ్డలకు. వందనం అభివందనాలు. తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కమిటీ సభ్యులు రజక సంఘం కుల పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు .

వలిగొండ కురుమ సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

జెండా ఆవిష్కరణ చేసిన కురమ సంఘం అధ్యక్షులు కునపురి శంకర్.

టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వలిగొండ మెయిన్ సెంటర్లో కురుమ సంఘం అధ్యక్షులు కునపురి శంకర్.ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరణ చేసినారు. అధ్యక్షులు కూనపురి శంకర్ మాట్లాడుతూ .స్వతంత్ర పోరాటంలో మాతృభూమి కోసం తన. దాన. మాన. ప్రాణాలను త్యాగం చేసిన భారతమాత ముద్దుబిడ్డలకు వందనం అభివందనాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈతపు మల్లేశం. కార్యదర్శి గోరిగే శంకరయ్య రామన్నపేట వాస్తవ్యులు. మాజీ అధ్యక్షులు కౌడే బాలయ్య నాతాలగూడెం. మాజీ అధ్యక్షులు ఎమ్మే లింగస్వామి. నారీ రమేష్ కనుకల కిష్టయ్య. రావుల చంద్రమౌళి .మరియు డైరెక్టర్లు సభ్యులు కురుమ సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారం

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె గురువారం ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రతిభ పురస్కారాలు అందుకున్నారు మండల యం పి డి ఓ గా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నదీమ్ లకు 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలు అందుకున్నారు పెన్ పహాడ్ మండలం లో యం పి ఓ గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆంజనేయులు కు మద్దిరాల మండల లోని జూనియర్ అసిస్టెంట్ గా ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తిపు గా ప్రతిభ పురస్కారం అందుకున్నారు ఈ గుర్తింపు తో మరింత బాధ్యత పెరిగిందని పురస్కార గ్రహీతలు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు సేవలు అందించి మండల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు మండలం లోని ఇద్దరి అధికారులకు ప్రతిభ పురస్కారాలు రావడం తో మండల ప్రజలు ప్రశంశలు కురిపిస్తున్నారు

ఆకట్టుకున్న చిన్నారుల పాటలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మట్టిలో మాణిక్యాలు లాగా చిన్నారుల పాటలు ఆకట్టుకున్నాయి. బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీ అంగన్వాడి సెంటర్లో విద్యార్థులు పాడిన పాటలు పలువురిని ఆలరించాయి. లాస్య, శివాని పాఠముతో ప్రాణం నాకు చదువులమ్మతో, దేశం మనది అనే పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో టీచర్ నీరజ, అంగన్వాడీ టీచర్ మహాదేవి,, సుజాత రేణుక తదితరులు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
16-08-2024

యన్ కే యస్ (నల్ల కృష్ణ స్వామి)నెట్ వర్క్ ఆఫ్ నాలేడ్జ్ సీకర్స్ ఫౌండేషన్‌కు రవీంద్ర నాథ్ ఠాగూర్ సేవా పురస్కారం

యాదాద్రి భువనగిరి జిల్లా,

యన్ కే యస్ (నల్ల కృష్ణ స్వామి) నెట్ వర్క్ ఆఫ్ నాలేడ్జ్ సీకర్స్ ఫౌండేషన్ కు రవీంద్ర నాథ్ సేవ పురస్కారం దక్కింది.యన్ కే యస్ ఫౌండేషన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్ల పంపిణీ, క్రీడలలో ప్రతిభ కనభర్చిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానం యన్‌కేయస్ ఫౌండేషన్ వివిధ స్వచ్ఛంద సంస్థ లతో కలసి భాగస్వామ్యం గా విద్య హక్కు చట్టాల పై అవగాహణ, రైతుల సమస్యలపై రైతు చట్టాల పై అవగాహనా, యువజన హక్కుల పై అవగాహనా, మహిళా హక్కుల పై అవగాహన కార్యక్రమాలు,సేవాకార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను జీసియస్ వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని హెూటల్ సుప్రభాత్ లో నిర్వహించిన కార్యక్రమం జబర్దస్త్ నటుడు అప్పారావ్, సీని నటుడు పృథ్వి రాజ్, హీరోయిన్ వాన్య ఆగర్వాల్, పోలీస్ అధికారి సీతయ్య ల చేతుల మీదుగా యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి కి అవార్డు అందజేసీ సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, విద్యావేత్త,మాజీ యస్ యం సీ చైర్మన్ మా సోదరుడు కీ,, శే నల్ల కృష్ణ స్వామి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ ద్వారా సమాజానికి ఉపయోగ పడే మరిన్ని విస్తృత కార్యక్రమాలు చెపడుతామన్నారు.

కుంట్లూరు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అబ్దుల్లా పూర్ మెట్ మండలం కుంట్లూరు గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తవిటి రాజేశ్వరి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి వెళ్లి కుంట్లూరు గ్రామంలో గల జాతీయ పథకాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గత సంవత్సరం 2022, 2023 విద్యా సంవత్సరానికి గాను విద్యాభ్యాసంలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు గతంలో ఇక్కడ విద్యనభ్యసించి ఎంతో శ్రమించి శ్రేయస్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరలో అందిస్తు డాక్టర్లుగా స్థిరపడిన డాక్టర్ రాము,డాక్టర్ జ్యోతి ల సహకారంతో ప్రథమ ద్వితీయ తృతీయ విభాగంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తవిటి రాజేశ్వరి,జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము విద్యను అభ్యసించిన పాఠశాలను మరువక విద్యార్థులను ప్రోత్సహించేలా బహుమతుల ప్రధానానికి సహకరించిన డాక్టర్ రాము డాక్టర్ జ్యోతి లు

అభినందనీయులన్నారు. ప్రస్తుతం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యనభ్యసిస్తున్నా విద్యార్థులను ప్రభుత్వ బడిలో విద్యనభ్యసించేలా ప్రోత్సహిస్తూ ఏదైనా వైద్య చికిత్స కోసం తమ ఆసుపత్రికి వస్తే కన్సెల్టెన్సీ ఫీజు మినహాయింపు ఉంటుందని ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంత మంది ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫస్ట్ ఇంచార్జ్ అరుణ సురేఖ,శశి, బాల్ రెడ్డి, అధ్యాపకులు శ్రీదేవి, భాగ్యమ్మ, సతీష్ కిషన్, శ్రీనివాస్, రామ్మోహన్ రెడ్డి, మురళీకృష్ణ, అటెండర్ సయ్యద్ అన్సర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతుల అందజేత...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమం పై బాన్సువాడ స్వచ్ఛదనం-పచ్చదనం పై ఉపన్యాస వ్యాసరచన పోటీల విజేతలకు బాన్సువాడ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా గురువారం క్యాంప్ కార్యాలయంలో బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి ,నాయకులు అలి బిన్ అబ్దుల్లా తోపాటు విద్యార్థులు, తదితరులు ,పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవలో పాల్గొన్న124 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ఎల్లమ్మబండ పలు కాలనీలల్లో కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవి, దుర్గేష్, కరీమ్, నవాస్, మహేష్, ఖాజా, లోకేష్, మున్న షకీల్, బాబూరావు, నర్సింగ్, రమేష్, అరుణ, దుర్గ, బాలస్వామి , మహేష్, వీరేష్ , దినేష్ ,శివ, తదితర కాలనీ ముఖ్య నాయకులు , పార్టీ కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మండల వ్యాప్తంగా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి.సంధ్యారాణి,ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏ.ఈ ఏం.ఎల్ నరసింహారావు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ అధికారి జి.వినయ్ కుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజా,పశు వైద్యశాలలో పశు వైద్యులు వేమూరి సతీష్, ఖాజీ కార్యాలయంలో ఖాజీ మహమ్మద్ షబ్బీర్ హుస్సేన్, సిడిపిఓ కార్యాలయంలో డి సలోమి,ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ దిమ్మె వద్ద దారం గోవింద్ రెడ్డి, బిఆర్ఎస్ దిమ్మె వద్ద దారా వెంకటేశ్వరరావు, బిజెపి దిమ్మె వద్ద భోగి కృష్ణయ్య, టిడిపి దిమ్మె వద్ద వారాధి సత్యనారాయణ,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పసుమర్తి శేషగిరిరావు,ఆటో యూనియన్ అడ్డాల వద్ద ఆయా యూనియన్ అధ్యక్షులు, అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి,మాలోతు బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్,నల్లమోతు రమణ,మేడ మోహన్ రావు,నల్లమోతు వెంకటనారాయణ నరుకుల్ల వాసు,అప్పాజీ, కేలోతు శ్రీనివాసు,సూరా వెంకటేశ్వర్లు,గాదె లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ముఖ్య విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే తెల్ల దొరల బానిస సంకెళ్ల నుండి విముక్తి పొంది స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని, మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన దారిలో నేటి యువత నడవాలని ఆయన పిలుపునిచ్చారు.

కూకట్పల్లి నియోజకవర్గంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ను ఆవిష్కరించిన బండి రమేష్..

కార్యక్రమం లో పాల్గొన్న జీవిఆర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లను వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బోయిన్పల్లి లో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన సునీత మహేందర్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పాల్గొన్నారు.కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ ఫస్ట్ రోడ్డులో మహాత్మా గాంధీ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు భారతమాతకు జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఫోరం మాల్ సర్కిల్, మున్సిపల్ కార్యాలయం అల్లాపూర్ కైతలాపూర్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని రమేష్ ఆవిష్కరించారు. పులి శివ కుమార్ గౌడ్ శ్రీకాంత్ పటేల్ పుష్ప రెడ్డి ఆధ్వర్యంలో బాల నగర్ లో పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం అక్కడ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అక్కడ స్థానిక నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్వేత అశ్వ%శీ%పై రమేష్ ని ఎక్కించారు. శోభన బస్టాప్ నుంచి పీజేఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు పెద్ద ఎత్తున వానసంచా పేల్చారు. స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యాదగిరి, కొప్పిశెట్టి దినేష్, మేకల మైకేల్, సంజీవరావు, కృష్ణ రాజ్ పుత్ మల్లికార్జున్ యాదవ్ టోచర్ రమేష్ అరవింద్ రెడ్డి, ఫణి, శివ చౌదరి, బచ్చు మల్లి, పొడుగు అప్పారావు, రమాదేవి, రజిత, జోజమ్మ, భారతమ్మ, రేష్మ, సంధ్యా, వనజ, తదితరులు పాల్గొన్నారు...

శ్రీ జ్ఞానచైతన్య జూనియర్ కాలేజీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెల్లదొరల బానిస సంకెళ్ల నుండి భారతీయులకు విముక్తి కల్పించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాటాలు కొనసాగించి భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని హయత్ నగర్ శ్రీ జ్ఞాన చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ ఎస్ ఎన్ మూర్తి అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కళాశాల ప్రాంగణంలో కళాశాల సిబ్బందితో కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా కళాశాల కమిటీ చైర్మన్ బి. కేశవరావు మాట్లాడుతూ దేశం భవిష్యత్తును దిశా నిర్దేశం చేసే నాయకులుగా విద్యార్థులు ఎదగాలని, దేశ సమకాలిన రాజకీయ వ్యవస్థ,పాలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించాలంటే విద్యావంతులైన నేటి యువత రాజకీయాల్లో అడుగుపెట్టి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు యువత నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మానేపల్లి స్వప్న, ఏవో సందీప్, నాగేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సిగ్గుంటే రాజీనామా చెయ్ హరీశ్!

(మొదటి పేజీ తరువాయి)..

'సాగుకు జీవం.. రైతుకు ఊతం' బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడా రు. అంతకుముందు భద్రాద్రి జిల్లా పూసు గూడెంలో సీతారామ పంప్‌హౌజ్‌ను ఆయన ప్రారంభించారు. వైరాలో మాట్లాడుతూ.. ఈ సభలో మొత్తం 2 లక్షలలోపు రుణాలున్న రైతులకు రూ.31 వేల కోట్లు మాఫీ చేసినట్లు ప్రకటించారు. కృష్ణా, గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టుకు ఎన్ని వేల కోట్లయినా ఖర్చుపెట్టి 2026 ఆగస్టు 15 నాటికి పూర్తి ఆయకట్టుకు నీరందిస్తామని చెప్పారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం మోసం చేసిందని, తాము అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, 4.5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పాలన, కాంగ్రెస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టులు, వ్యయాలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, డిప్యూటీ సీఎం భట్టి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ వస్తారని, బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, బిల్లా-రంగాల్లో ఎవరు వస్తారో తేల్చుకోవాలని సవాల్ చేశారు. ఏ చౌరస్తాలోనైనా, ఏ సెంటర్‌లోనైనా చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. జూలై 18 నుంచి కేవలం 27 రోజుల్లో రూ.18 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ 8 నెలల్లోనే నెరవేర్చామని వివరించారు. బీఆర్ఎస్ దివాళా తీసి బస్టాండ్లలో అడుక్కుతినే స్థాయికి వచ్చినా ఇంకా మారలేదని ధ్వజమెత్తారు. ప్రజలనే దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు, అసత్యాలతో తిరుగుతున్న బిల్లా రంగాలు అవాకులు చవాకులు పేలుతున్నారని, 17 ఎంపీ స్థానాల్లో ఓడిపోయి, ఏడుచోట్ల డిపాజిట్లు రాని బీఆర్ఎసను బంగాళాఖాతంలో బొందపెడదామని పిలుపునిచ్చారు. సర్వాధికారం చెలాయించినవారు నేడు ఫామ్‌హౌజ్‌ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదన్నారు. వారిపై సానుభూతి చూపితే కాల నాగులకు పాలుపోసినట్లే అవుతుందని వ్యాఖ్యానించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 16-08-2024

జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో రెపరెపలాడిన ముప్పన్నెల జెండా

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జగద్గిరిగుట్ట లోని ఆర్యవైశ్య సంఘం లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా ముప్పన్నెల జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు. వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో కూకట్ పల్లి డివిజన్ లోని దీనబంధు కాలనీలో గల గ్లోబల్ మోడల్ హై స్కూల్ జగద్గిరిగుట్టలోని అశోక్ మెమోరియల్ చాణక్య హై స్కూల్ నిర్వాహకుల సహకారంతో జగద్గిరిగుట్ట సెంటర్లో భారీ జాతీయ పతాకంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇరు పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు దేశభక్తి పాటలతో చేపట్టిన పలు విన్యాసాలు (పిరమిడ్స్) ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకర్షించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా , కోశాధికారి దొంతుల అన్నయ్య గుప్తా ,వాసవి మాత ఆలయ చైర్మన్ ప్రవీణ్ కుమార్,ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు పబ్బా నరేష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గుప్తా తో పాటుగా గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ పెండ్యాల నాగరాజు,చాణక్య స్కూల్ కరస్పాండెంట్ వనజలతో పాటుగా సంఘం వివిధ విభాగాలు కమిటీ సభ్యులు,స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటూ బ్రిటిష్ పాలకుల బానిస సంకెళ్ల నుండి విముక్తి పొంది స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే. జ్యోత్స్న ప్రభ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే. జ్యోత్స్న ప్రభ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ అపర్ణ చతుర్వేది ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ మేకింగ్ వక్తృత్వం రంగోలి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఫిబ్రవరి 28న సైన్స్ డే సందర్భంగా రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన సైన్స్ క్విజ్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ రాష్ట్రస్థాయిలో మూడవ స్థానాన్ని సాధించింది. భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అవేష్ మోయుద్దిన్ ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గౌతమి, రాము, శ్వేత, అనురాగ్ పాండే, దివ్య, మేఘనలకు జోష్ణ ప్రభ పురస్కారాలతో పాటు సర్టిఫికెట్లను ఆమె చేతుల మీదుగా ప్రధానం చేశారు. అనంతరం ఎన్ సి సి క్యాండిడేట్స్ ఇచ్చిన గార్డ్ ఆఫ్ హానర్ ను ప్రిన్సిపాల్, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఏ. యాదయ్య స్వీకరించారు. ఎన్సిసి క్యాండిడేట్స్ ప్రదర్శించిన పిరమిడ్ విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

అరూరులో కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసినారు.తదనంతరం తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. తదనంతరం గ్రామంలో ఈ మధ్యనే అనారోగ్యం కారణము వలన కురుమకృష్ణ మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని ఓదార్చి తుమ్మల నరసయ్య సేవ సమితి సభ్యులు అందరూ పాల్గొని.వారి కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులు.మరియు తుమ్మల నరసయ్య సేవా సమితి చైర్మన్ కసిర బోయిన లింగయ్య జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి వలిగొండ మండలం ఓబిసి అధ్యక్షులు కనకాచారి తుమ్మల నరసయ్య సేవ సమితి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి కెపిహెచ్బి కాలనీ ఫోరమ్ మాల్ రాజీవ్ సర్కిల్ నందు78,వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. అందులో భాగంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ని ఎగరవేశారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, మాజీ కూకట్పల్లి అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, రాజేష్ గౌడ్, సినియర్ కాంగ్రెస్ లీడర్ ఆధ్వర్యంలో 50 మంది యూత్ బైక్ ర్యాలీగా 20 కార్లతో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అనేకమైన సీనియర్ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జాతీయ గీతాన్ని ఆలాపించి సెల్యూట్ చేస్తూ స్వతంత్ర భారత్ కి జై అనే నినాదాలతో ఫోరమ్ మాల్ సర్కిల్ అంతా దద్దరిల్లిపోయింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి సంజీవరావు,కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, జిల్లా కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండి అరవింద్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ లీడర్ రాజేష్, గౌడ్, మేకల మైఖేల్, బ్లాక్ రేష్మ, బి గోపాల్ చౌదరి, సీనియర్ నాయకులు జార్జ్ హెర్బట్, 115 డివిజన్అధ్యక్షులు కృష్ణా రాజ్ పుత్ డివిజన్ కార్యదర్శి లక్ష్మి అరవింద, ఉపాధ్యక్షులు పొడుగు అప్పారావు, రంగస్వామి, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, నల్లికాంత్. శ్రీకాంత్, లక్ష్మీనారాయణ,కొమ్ము బాబు, గిరి, ముఖ్దూమ్, సూరిబాబు,వనజ, విజయలక్ష్మి, చిన్నా విజయ, అపర్ణ, కాంగ్రెస్ నాయకులు నాయకురాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

శరవేగంగా తెలంగాణ అభివృద్ధి

తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న అనంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాలలో రాష్ట్రం ప్రగతి పథంలో శరవేయకంగా దూసుకుపోతూ అభివృద్ధి చెందుతు, భారత దేశంలోనే తలమానికంగా రూపుదిద్దుకున్నదని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ రెడ్డి తెలిపారు. 78వ భారత స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు జె జండగే, భువనగిరి రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర లతో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధులకు, అమర వీరుల కుటుంబాలకు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, అధికారులకు, అనధికారులకు, కర్షక, కార్మిక, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తము ఆరు గ్యారంటీల పథకాల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీలలో, మునిసిపాలిటిలలో గ్రామ సభలు నిర్వహించి ఆరు గ్యారంటీలకు సంబంచించిన మొత్తం 2 లక్షల 68 వేల 790 దరఖాస్తులు స్వీకరించి కంప్యూటరీకరణ చేయన్నెనదని తెలిపారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజా పాలన సేవా కేంద్రాలకు వచ్చిన 26 వేల 191 దరఖాస్తుల వివరాలను సరి చేయడం జరిగింది. జిల్లాలో గత డిసెంబర్ 9 తేదీ నుండి ఇప్పటివరకు ఆర్.టి.సి. బస్సులలో 61 లక్షల 21 వేల 544 మహిళా ప్రయాణికులకు 31 కోట్ల 4 లక్షల 14 వేల 730 రూపాయలతో ఉచిత ప్రయానాన్ని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికరత, పొగ రహిత వంట మాధ్యమాన్ని (యల్.పి.జి.) తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు యల్.పి.జి. సబ్సిడీ సిలిండర్ లను అందించామన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 19 కోట్ల 89 లక్షల 83 వేల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 41 వేల 810 మంది వినియోగదారులకు మార్చి 2024 నుండి జీరో బిల్లులు జిల్లా వ్యాప్తంగా ఇవ్వడం జరుగుచున్నన్నారు. రైతుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపడుతుందని మండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి వివరించారు. ఉద్యానవనశాఖ ద్వారాఆయిల్ ఫామ్కు ప్రభుత్వము పెద్ద ఎత్తున ప్రోహత్సహాకాలను అందజేస్తుందన్నారు. నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి పనులతో పాటు అటవీశాఖ ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.పోలీస్ శాఖ మన రాచకొండ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నేరాల నియంత్రణకై జిల్లాలో అన్ని గ్రామాలలో, పట్టాణాలలో ముఖ్యమైన కూడళ్ళలో 13 వేల 841 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరైన అవగాహన కల్పించడం జరుగుతున్నది. అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదాం. ఆ దిశలో మనమందరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అందరం కృషి చేయాలని కోరారు. ఈ పతాకావిష్కరణ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు, అనంతరం అర్హులైన వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

సెక్యులర్ కోడ్ నేటి అవసరం

(మొదటి పేజీ తరువాయి)..

మనకు అందరిని ఆందోళనకు గురి చేసే విషయం బంగ్లాదేశ్లోని పరిణామం, ఇక పశ్చిమ బెంగాల్లో పనిచేసే చోట మహిళకు భద్రత లేని రీతిలో జరిగిన పరిణామం విచారకరం, దీనిపై మహిళలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతున్నారని తెలిపారు.

వికసిత్ భారత్ సమిష్టి కృషితో సాధ్యం

దేశం వికసిత్ భారత్ 2047 వాగ్దానం చేశామని, అయితే ఇది అందరి సమిష్టి కృషితో సాధ్యం అవుతుంది. పెట్టుబడుల సమీకరణల దిశలో రాష్ట్రాలు మరింతగా చర్యలు తీసుకోవల్సి ఉంటుంది. అప్పుడే వికసిత్ భారత్ లక్ష్యం సంపూర్ణం అవుతుందన్నారు. మూడో పర్యాయం అధికారంలోకి వచ్చిన దశను తాను గర్వకారణం అనుకుంటున్నానని. దేశానికి సువర్ణ అధ్యాయ ఆవిష్కరణ కల నెరవేరేందుకు తాను ఈ మూడోసారి మూడింతలు ఎక్కువగా పనిచేస్తానని ప్రధాని ప్రకటించారు. రాష్ట్రాలు , పౌరుల నుంచి సహకారం అత్యవసరం. దేశం యధాతథస్థితి వైఖరిని వదులుకోవల్సి ఉంది. మనం కదులుతున్నామని, ముందుకు సాగాల్సి ఉంటుందనే ఆలోచలే కీలకమని ప్రధాని చెప్పారు. పలు సంస్కరణలను ప్రజల అభ్యున్నతికి తీసుకువచ్చామని అయితే వీటిని సాకారం చేసే బాధ్యత సమిష్టి అవుతుందన్నారు.

దీనబంధు కాలనీలో అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

ప్రతిపౌరుడు దేశభక్తిని నింపుకొని భిన్నత్వంలో ఏకత్వంలా మెదలాలి : అధ్యక్షులు మహేందర్ నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్పల్లి

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను దీనబంధు కాలనీలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. సొసైటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కాలనీవాసులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మహేందర్ నాయక్ మాట్లాడుతూ, భారతీయులకు ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి స్వేచ్ఛ, స్వాతంత్ర సముపార్జనకై పోరాడిన మహానుభావుల త్యాగాలను కొనియాడారు. ప్రతిపౌరుడు దేశభక్తిని నింపుకొని సమైక్యత సమగ్రతలను పరిరక్షించుకుంటూ భిన్నత్వంలో ఏకత్వంలా త్యాగధనుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజు, వార్డ్ మెంబర్లు ఎల్లంనాయుడు, వెంకటయ్య, శ్రావణ్, రామారావు, గణేష్, రాంబాబు, హుస్సేన్, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు...

కూలీల ఆటోను ఢీకొన్న లారీ.. ఇద్దరు మృతి

కూలీల ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురికి గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఉండవెల్లి ఎస్ఐ శ్రీనివాసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా తాండ్రపాడుకు చెందిన కూలీలు ఆటోలో డ్రైవర్ 17 మంది కూలీలతో మహబూబ్నగర్ జిల్లా ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామ శివారులోని మిరప పంటలో కలుపు పనులకు వస్తుండగా 44 నెంబర్ జాతీయ రహదారిపై వరసిద్ధి వినాయక పత్తి మిల్లు సమీపంలో కర్నూలు నుంచి హైదరాబాద్ వైపు ముందుగా వెళ్తున్న ఆటోను లారీ వెనుకాల నుండి లారీ ఢీకొంది. దీంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న బెస్త లక్ష్మీదేవి (56) తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలైన రమాదేవిని హైవే అంబులెన్స్లో కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి రమాదేవి (40) మృతి చెందినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ నరసింహులు, అనితకు తీవ్ర గాయాలు కాగా మరో 13 మందికి స్వల్ప గాయాలయ్యాయి. వీరు కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 16-08-2024

యాదాద్రి భువనగిరి జిల్లాలో

రెపరెపలాడిన మువెన్నెల జెండా..

గ్రామ గ్రామాన 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు..

జై జవాన్ జై కిసాన్ నినాదాలతో ర్యాలీలు..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం అంగరంగ వైభవంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు జరుపుకున్నారు. గ్రామ గ్రామాన ఉదయం నుండి జెండా వందనం కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపాలిటీలలోని ప్రతివాడు లలో జాతీయ జెండాలను ఎగురవేస్తూ జాతీయ గీతాన్ని పాడుతూ మత మతసామరస్యాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు భువనగిరి పట్టణం రాజీవ్ చౌరస్తా జగదేపూర్ రోడ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన మన ప్రియతమ నేత బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడెం సంజీవరెడ్డి మున్సిపల్ చైర్మన్ పిఎస్ వెంకటేష్ ఫోర్ లీడర్ ప్రమోద్ కుమార్ పట్టణ అధ్యక్షులు కూరవెంకటేష్ బర్రె జాంగిర్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ సీనియర్ నాయకులు డి రాములు కౌన్సిలర్ వీరపాక నరసింహ వేణుగోపాల్ రెడ్డి సేవాలాల్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ భాయ్ టౌన్ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఎండి హవేజ్ మైనార్టీ నాయకులు ఎండి బజార్ ఎక్స్ కౌన్సిలర్ లైక్ అహ్మద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు కాలియా స్వాతి మాటూరు అచ్చాలు వాసియుద్దీన్ అలాగే కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వం నిరుపేదల కోసం బీమా పథకాలు అమలు చేయాలి

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకాన్ని తీసుకురావడం, అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంతో అన్నదాతలు ఆనందంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం గుంట భూమి కూడా లేని రైతుల పరిస్థితి ఏంటని...? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భూమి లేని వారికి కూడా ప్రభుత్వం ఆదుకోవాలని, వారు

ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఒక సంక్షేమ పథకం తీసుకురావాలని, వారిని కూడా ఆదుకోవాలన్నారు. భూమి ఉన్న వారికే రైతు బీమా కాకుండా, భూమిలేని నిరుపేదలకు కూడా రైతు బీమాను వర్తింపజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాలు ఈ నిరుపేదల కోసం ఎలాంటి బీమాను తీసుకురాలేదని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం భూమి లేని వారి గురించి కూడా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు ఐనప్పటికీ, నేటి వరకు నిరుపేద కుటుంబానికి పట్టెడన్నం, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఒక గూడు, చదువుకోడానికి ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తే చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలకు భూమి ఉన్న వాడే ఓటు వేయలేదు. భూమి లేని వారు కూడా ప్రభుత్వానికి ఓటు వేశారని, ప్రభుత్వాన్ని నిలబెట్టారని, అందుకు వారి కోసం ఆలోచన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం (ల) ఉన్నత పాఠశాల నందు జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమం లో భాగం గా ఈ ఉన్నత సంవత్సరం లో పదవ తరగతి లో ప్రథమ, ద్వితీయ స్థానం లో మార్కులు వచ్చిన, సారిక,జశ్వంత్, చాట్ల భవ్య శ్రీ లకు. 5,116/3,116. రూ "లను శ్రీ సన్ షైన్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత నున్నా పుల్లారావు అందజేశారు . ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, గ్రామానికి, మంచి పేరు తీసుకుని రావాలని, సమాజానికి ఉపయోగ పడే సైనికులుగా తయారు కావాలని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు , ప్రభావతి, రిటైర్డ్, ప్రధాన ఉపాధ్యాయులు దారా సత్యానందం, రవీందర్, ఇరుగు,నవీన్ , నాగరాజు, నరేష్, రాధా కృష్ణ, మదన్ సాయి, తగరం రమేష్,ఉపాధ్యాయులు, బాలస్వామి , రాజు, నారాయణ రావు, జుబేద. విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్, గాజులరామారంలోని శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రవిసింగ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు.. అలాగే పలు కంపెనీలలో, రవిసింగ్ కార్యాలయం వద్ద ఘనంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శ, జగన్, కిరణ్, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు ఏం విటల్, రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి కిరణ్ సాగర్, జాయింట్ సెక్రెటరీ సహదేవ్, అఖిల్ షేక్, కోశాధికారి బాపూజీ, తలారి దుర్గయ్య, నాగరాజు, డేవిడ్ రాజు, ఆర్గనైజర్స్, స్వామి, రమేష్ సాగర్, మాణిక్యం, నరసింహ, దాస్, అడ్వైజర్స్ పాండు సాగర్, ఎం శీను, ఎస్ శ్రీను, కె శ్రీను, కమిటీ మెంబర్స్ పరశురాం ఎం రఫీ రాము లంబాడి రమేష్, రవి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని స్వతంత్ర జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు...

ప్రజా ప్రతినిధులకు, కార్యదర్శికి ఘన సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్,మాజీ ఎంపిటిసి కండిమల్ల రాధ, పంచాయితీ కార్యదర్శిగా పనిచేసే ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఎర్రుపాలెం మండలం కు వెళ్లిన పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ అశోక్,లకు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు గ్రామ మాజీ సర్పంచ్ ఎస్ కే వజీర్, మూడవత్ సైదా, జెడి ధనమూర్తి, పొందూరి అప్పారావు, సిపిఎం పార్టీ రైతు సంఘం నాయకులు జాన బోయిన గురవయ్య, ఘనంగా సత్కరించారు.

మండల వ్యాప్తంగా ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పలు సంఘాల నాయకులు కూడా జాతీయ జెండాలను ఎగురవేశారు .ముందుగా భారతమాత , స్వాతంత్ర సమర యోధుల చిత్ర పటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కడగండ్ల మధుబాబు జాతీయ పతాకాన్ని ఎగరవేయగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లకావత్ రాజు జెండా ఎగరవేశారు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అని శెట్టి పున్నం చందర్ జెండాను ఎగరవేగా, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైద్యాధికారి వేముల స్రవంతి జెండా ఎగరవేశారు,ఇరిగేషన్ కార్యాలయంలో డిఈ తమ్మరపు వెంకటేశ్వర్లు జెండా ఎగరవేయగా, విద్యుత్ కార్యాలయంలో ఏఈ దొండేటి ఉమామ హేశ్వర రావులు జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. పలు పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, పలు రాజకీయ పార్టీల నాయకులు స్వతంత్ర సమరయోధులు,పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల- ఇంటర్నేషనల్ పాఠశాల కొరకు స్థల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ నిర్మాణం కోసం చర్యలు వేగవంతం చేశారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రవేశపెట్టి అందులో విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్థాయి విద్యను అందిస్తు,వారికి అన్ని విధాల వసతులతో పాటు రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పిన విషయం తెలిసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో గురువారం నియోజకవర్గంలోని ఐదు మండలాల యూనిట్ గా ఏర్పాటు చేయనున్న ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కోసం మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామ రెవెన్యూ పరిధిలోగల 220సర్వేనెంబర్7ఎకరాలు ,401సర్వేనెంబర్లో 20ఎకరాలు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వ తరపున బెంగళూరు నుంచి వచ్చిన ఆర్కిటెక్ ఇంజనీర్స్ మనోజ్ లడ్డా,నితిన్ లు తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.మొత్తం విస్తీర్ణం చుట్టుప్రక్కల భూముల యొక్క వివరాలను తాహాసిల్దార్ తో అడిగి తెలుసుకున్నారు. అధికారుల వద్ద నుంచి తీసుకున్న వివరాలను ప్రభుత్వం వద్ద ఉంచనున్నట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పిఏ రాజేష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్,మండల సర్వేయర్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఐదువేలు ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించడం కొరకు వారిలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించడానికి మండల కేంద్రంలోని స్థానిక బోనకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా.. మాజీ జడ్పీటీసీ బాణోతు కొండ సహకారం తో క్రీడ దుస్తుల నిమిత్తం హేమలత ఫౌండేషన్ ద్వారా 5,000 వేల రూపాయలను బోనకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ పాషా ఆర్థిక సహాయంగా గురువారం అందించారు. ఈసందర్భంగా పాషా మాట్లాడుతూ.విద్యార్థులు శారీరక దృఢత్వం కలిగి ఉంటే మానసిక ఉల్లాసం కలగడం తోపాటు చదువుల్లో కూడా చక్కటి ఫలితాలు సాధిస్తారని , రానున్న రోజుల్లో తన ఫౌండేషన్ ద్వారాహెలాంటి కార్యక్రమాలు మరెన్నో పాఠశాలకు నిర్వహించటానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిశేకం చేసిన కలకోట రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని కలకోట గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలోని గురువారం సాయంత్రం దళిత రైతులు సీఎం రేవంత్ రెడ్డి కి రైతు రుణమాఫీ ప్రకటించినందుకు పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీల కతీతంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి దావీదు, యంగల ఆనందరావు సారధ్యములో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు , తొలుత ఆగస్టు 15 న రైతు రుణ మాఫీ లిస్ట్ ప్రకటిస్తామని చెప్పిన రీతిగా రుణమాఫీ చేయటం ద్వారా రైతే రాజు, రైతును రాజును చేస్తానని ప్రకటించి యావత్ తెలంగాణ రాష్ట్ర రైతుల గుండెల్లో అయన సుస్థిర స్థానం సంపాదించుకొన్నారని పలువురు రైతులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ తోటపల్లి అబ్రహం,గ్రామ కాంగ్రెస్ రైతులు యంగల రవి, తోటపల్లి రాజశేఖర్, బరుగుల సైదుబాబు, యంగల రమేష్,యంగల ఏసోబు, తోటపల్లి రత్నాకర్, యంగల నాగయ్య,, సందీప్, సుధీర్, ఏసోబు, విక్టోరియా,కోటమ్మ,వెంకటమ్మ,సీత తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

మండలానికి నూతనంగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం నాడు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తిరుమలగిరి మండల ప్రజలు కోరుకుంటున్న చిరకాల వాంఛ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను తాను ఎమ్మెల్యేగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంజూరు చేయించానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రిని ఒప్పించి కళాశాలను మంజూరు చేయించాంన్నారు. తమ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాల పాలనలో తిరుమలగిరి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై నరేష్, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పేరాల వీరేష్, జిల్లా నాయకులు సంకేపల్లి కొండల్ రెడ్డి, సుంకరి జనార్ధన్, కందుకూరు లక్ష్మయ్య, తోపాటు పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై అయిలయ్య

టైమ్ ఆఫ్ వార్త - నాగారం

పెరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేయుచున్న (03) ఇసుక ట్రాక్టర్లను పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అయిలయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 16-08-2024

దేశం మనదే రాష్ట్రం మనదే ఎగురుతున్న జెండా మనదే...

- అంగరంగ వైభవంగా స్వతంత్ర వేడుకలు
- ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన -ప్రజా ప్రభుత్వం..
- ఇది మీ ప్రభుత్వం - ప్రజా ప్రభుత్వం
- 78వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.కేశవరావు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా: కే .కేశవరావు హాజరు కాగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ కే కేశవరావు జాతీయ పతాకావిష్కరణ భావించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై ప్రసంగించారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన పోలీస్, అధికారులకు సేవా పథకాలను అందించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు డా: మైనం పల్లి రోహిత్ రావు , జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లాఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదరపు ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు మాట్లాడుతూ భారత దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆహ్వానితులైన స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా పౌరులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థిని విద్యార్థులకు, పాత్రికేయులకు, ప్రియమైన సోదర సోదరీమణులకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. స్వాతంత్ర్య సాధనలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన ఎందరో మహనీయులకు మొదటిగా అంజలి ఘటిస్తున్నాను. అహింసను ఆయుధంగా మలచుకొని దేశ స్వాతంత్ర్యం సిద్ధించుటకు కారకులైన జాతి పిత మహాత్మాగాంధీ, దేశ ఉజ్వల భవిష్యత్తు కొరకు రాజ్యాంగాన్ని నిర్మించిన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి ఎందరో మహనీయులను నేడు స్మరించుకోవడం మన విధి అని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జిల్లాను ప్రగతి పథంలో నడిపించి, అభివృద్ధి కోసం ఎల్లవేళల అంకిత భావంతో పనిచేస్తున్న గౌరవ ప్రజా ప్రతినిధులకు, జిల్లా యంత్రాంగానికి, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి జిల్లా ప్రజలకు, స్వాతంత్ర్య సమర యోధులకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు తగు ప్రచారం కల్పించి ప్రజలలోకి తీసుకువెళుతున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ సోదరులకు, అట్టడుగు వర్గాల దాక అభివృద్ధి ఫలాలను చేరవేసి "ప్రజా తెలంగాణ" అభివృద్ధికి సహకారం చేసే మా ప్రయత్నంలో కలిసి వస్తున్న వారందిరికీ మరోమారు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముగించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, ఫైర్ ఇంజన్ ప్రదర్శన, అలరించాయి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మహిళలు, స్వాతంత్ర పోరాట యోధుల కుటుంబికులు,విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాన్సువాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఉదయం బాన్సువాడ పట్టణంలోని నివాసంలో జాతీయ జెండాను ఎగురవేసినపోచారం .ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు, విద్యార్థులు, ప్రజలతో కలిసి బాన్సువాడ పట్టణంలోని మహాత్మాగాంధీ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

బిజెపి నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో..

బాన్సువాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ భాయిసాబ్ ఆద్వర్యం లో బాన్సువాడ మండల అధ్యక్షులు తూప్తి శివ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుడు గుట్ల శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మి నారాయణ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి పాశం భాస్కర్ ,మండల ఉపాధ్యక్షులు సిద్ధి బాలరాజు, కిసాన్ మోర్చ పోల్కాం గోపాల్, కొండని గంగారాం, సిద్ధార్థ, మహేందర్ రెడ్డి ,బూమేష్ విశాల్, సాయికిరణ్, అజయ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు, పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో..

బాన్సువాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు షేక్ జుబెర్ గారి ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపి డా "బి ఆర్ అంబేద్కర్ ,మహాత్మా గాంధీజీ విగ్రహాలకుపూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోచి గణేష్ ,శివ సూరి ,కృష్ణ రెడ్డి ,చాకలి సాయిలు ,మహేష్ ,గౌస్ ,సమీర్ ,సంజయ్,గోపి,శంకర్,రాజక్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, పాల్గొన్నారు.

సిపిఐ నియోజకవర్గం కార్యాలయం ఆవరణలో...

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ఆవరణలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పురస్కరించుకొని నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు జాతీయ జెండానుఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

గానుగపాడు గ్రామ ప్రాథమిక పాఠశాల నందు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సరస్వతి దేవి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సరస్వతి విగ్రహ దాత మెడ రాజుల నరసింహారావు మాట్లాడుతూ తనకు కొంత కాలం క్రితం సరస్వతి దేవి విగ్రహం అనాధరణకు గురవడం తెలుసుకొని అట్టి విగ్రహాన్ని గ్రామంలో మరమ్మత్తుల నిర్వహించి పూర్తిస్థాయిలో రంగులతో నింపి ప్రాథమిక పాఠశాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తను చదువుకు దూరం అవటంవల్ల చదువు విలువ తెలుసుకోవడం జరిగిందని స్వతహాగా తాపీ మేస్త్రి అయిన ప్పటికీ సరస్వతి దేవి విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయటం ద్వారా ఎంతోమందికి చదువు విలువ తెలిపిన వాళ్లమవుతామని తద్వారా విగ్రహావిష్కరణ ఫలితం ఉంటుందని తెలిపారు. చదువుల తల్లి సరస్వతీని ఏర్పాటు చేయటం ద్వారా నరసింహారావుకు గ్రామస్తులు పరుగులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు,గ్రామస్తులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

గోపాల మిత్ర మలిపురం జాతీయ జెండా ఆవిష్కరణ

భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నాగారం మండల పరిధిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తహసీల్దారు బ్రహ్మయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలము వలన మనకు స్వతంత్ర్యం వొచ్చింది అని అమరవీరులని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ దారా శ్రీని వాస్ ఎస్ఐ ఐలయ్య ఏవో గణేష్ డాక్టర్ హర్ష వర్ధన్ ఏపిఎం శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఐజేయు ఆధ్వర్యంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలోని తొర్రూర్ రోడ్డు సమీపంలో బుధవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా టియుడబ్ల్యూజే, (ఐజేయు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే,(ఐజేయు) సూర్యాపేట జిల్లా కార్యదర్శి బైరబోయిన వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి తహసీల్దార్ జాన్ మమ్మద్, ఉషశ్రీ కళాశాల ప్రిన్సిపల్ పాలబిందల శ్రీనివాస్ , జూనియర్ అసిస్టెంట్ సురేష్, కంప్యూటర్ ఆపరేటర్ రవికాంత్, ఐజేయు తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు నిమ్మల వీరస్వామి గౌడ్, సభ్యులు నెల్లుట్ల రాజు,బానోతు రాము నాయక్ మల్లెపాక కృష్ణ ,కలాశ్రి ప్రవీణ్, సందిప్, పోతరాజు మల్లేష్ ,కృష్ణ, మద్దేల మల్లేష్, కడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగ ఫలం స్వాతంత్ర్య భారతం

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

తాసిల్దార్ మహబూబ్ అలీ, సబ్ ఇన్స్పెక్టర్ ఝాన్సీ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్న గూడూరు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సబ్ ఇన్స్పెక్టర్ జె ఝాన్సీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో, గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీడీవో రామారావు జెండా ఎగురవేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ మహబూబ్ అలీ జాతీయ జెండాను ఎగరవేశారు. జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ ఉపాధ్యాయులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఎస్సీ కాలనీలో యూత్ సభ్యులు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితం నేటి స్వతంత్ర భారతం అని అన్నారు.ఆ నాడు బ్రిటిష్ పాలకుల పరిపాలనలో అనేక మైన అరాచకాలు అకృత్యాలు ప్రజలపై జరిగేవని భారతీయ ప్రాచీన దేవాలయాలు, మరియూ కట్టడాలను ధ్వంసం కావించబడ్డాయని ప్రజలపై వారి నియంతృత్వ పాలనా విధానాలా వల్ల అనేక రకాలుగా పన్నుల రూపంలో పీడించి బ్రిటిష్ వారు మనల్ని మన భారతీయ సంపదలను దోచుకు తిన్నారని ఆనాడు మహాత్మా గాంధీ , జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్ర బోస్,అల్లూరి సీతారామ రాజు, లాంటి వారు బ్రిటిష్ వారిని ఎదిరించారని అన్నారు. అనేక మంది మహనీయులు భారత స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేసి ఎందరో వీరులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి బ్రిటిష్ వారిని మన దేశం నుంచి పంపించారని వారు మన దేశం నుంచి వెళ్లి పోయిన రోజును మన భారతీయులు స్వాతంత్ర్య దినంగా జరుపుకుం టారని గుర్తుచేశారు. మహనీయులు కలలు కన్న స్వాతంత్ర్య భారత కాంక్షలను మన దేశ ప్రజలు యువకులు సాధించాలని, ముఖ్యంగా యువత తోనే దేశ భవిష్యత్ అభివృద్ధి చెందుతుందన్నారు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యతోనే యువత సన్మార్గంలో వెళ్ళటం సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకన్న, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది. మరియు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సోమన్న, రేఖ నాయక్, నరేష్, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నగేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్, ఆదామ్, మాజీ కో అప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, దాసరి శీను, అనంతగిరిబ్రహ్మం, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎస్సీ కాలనీ యువకులు, ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)..

అమలుచేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

వ్యవసాయానికి అత్యంత ప్రధాన్యం:

మా ఎజెండాలో వ్యవసాయరంగం అత్యంత ప్రాధాన్యతా అంశంగా ఉందని వెల్లడించారు.అందుకే ఇటీవల బడ్జెట్ లో వ్యవసాయ, అనుబంధ రంగాలకి భారీ మొత్తంలో 72,659 కోట్ల రూపాయలు కేటాయించినట్టు వెల్లడించారు. తమ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రైతన్నలకు రెండు లక్షల రూపాయల వరకూ ఏక కాలంలో రుణ మాఫీ కార్యక్రమాన్ని అమలు చేసి చూపిస్తున్నామని, 31 వేల కోట్లు వెచ్చించి రైతును రుణ విముక్తుడిని చేస్తున్నామనివెల్లడించారు. రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందించాలన్నది మా ప్రభుత్వ సంకల్పం అన్నారు. త్వరలో రైతు భరోసా పథకం ప్రారంభించుకోబోతున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించామని , దీనికి 33 రకాల వరిధాన్యాలను గుర్తించామని తెలిపారు.

పంటల బీమా పథకం:

రైతులకు పంటలబీమా పథకం వర్తింపచేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని నిర్ణయించామని వెల్లడించారు. ఈ పథకం కింద రైతుల తరఫున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ధరణిలో అనేక అవకతవకలు జరిగినట్టుగా గుర్తించాం. 'ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త సమగ్ర చట్టం తీసుకు రావాలని భావిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మాట వినపడకూ కనపడకూడదని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సత్వర సహాయం అందించేందుకు 1930 నెంబర్ 24 గంటలు పని చేసే కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు అంగన్వాడి లను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామన్నారు.